Crime News
తెలుగు దినపత్రిక
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం
20- 12 - 2024

సంపుటి : 21 | సంచిక : 81 | పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అఫ్ఘాన్‌లో ఘోరరోడ్డు ప్రమాదాలు

### రెండు ప్రమాదాల్లో 50మంది మృతి



కాబుల్: అఫ్ఘానిస్థాన్‌లోరెండు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ప్రమాదాల్లో 50 మంది ప్రాణాలు కోల్పోయారు. 70 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్నేయ అగానిస్థాన్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగాయి. బుధవారం సాయంత్రం కాబుల్- కాందహార్‌లను కలిపే హైవేపై ఓ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి. మరోవైపు.. అదే రహదారి దక్షిణ భాగంలో బస్సు, ట్రక్కు ఢీకొన్నాయి. ఈ రెండు ఘటనల్లో దాదాపు 50 మంది మృతి చెందారు. 76 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందినవారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉండడం బాధాకరం. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఘాజ్నీ ప్రావిన్స్‌లోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఘాజ్నీ ప్రావిన్స్ గవర్నర్ ప్రతినిధి హాఫీజ్ ఒమర్ తాజాగా వెల్లడించారు.

## సహజీవనం తప్పుడు విధానం


- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- బ్రిటన్‌లో అతిపెద్ద సమస్య సహజీవనమే



న్యూఢిల్లీ: సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

2

## బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం



- తీరంవైపు దూసుకొస్తున్న తుఫాన్
- తమిళనాడు, కోస్తాలకు భారీ వర్షసూచన
- శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు
- గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు

## అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం.. కాలిఫోర్నియాలో ఎమర్జెన్సీ విధింపు

కాలిఫోర్నియా: అమెరికాలోని కాలిఫోర్ని యాలో బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) కలకలం రేపుతోంది. 34 మంది ఈ వైరస్ బారిన పడడంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధిస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్టు గవర్నర్ తెలిపారు. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ డెయిరీ ఫాంలోని ఆవుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. వైరస్ ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సంక్రమించిన ఆధారాలు లభించలేదని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ వైరస్ బారినపడిన వారందరూ ఆ డెయిరీ ఫాంలో పనిచేసినవారు, అక్కడికి దగ్గర్లో ఉన్నవారేనని వివరించారు. ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.

తుగ్లక్ నిర్ణయాలతో
## ఏపీకి రాజధాని లేకుండా పోయింది
ఏపీ మంత్రి పార్థసారథి



అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాలనపై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు. గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు.

➤ 2లో..

## సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లు
విచారణ ఫిబ్రవరికి వాయిదా



అమరావతి: వైకాపా నేత సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. మొత్తం 4 పిటిషన్లపై వాదనలు సాగాయి. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల నేపథ్యంలో భార్గవ్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి.


➤ 2లో..

## రాజధాని నిర్మాణానికి 31 వేల కోట్లు సిద్ధం

### ప్రపంచ బ్యాంక్ నుంచి 15వేల కోట్లు మంజూరు
### జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు

అమరావతి, (నినాదం:

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. "అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు.



- గ్రామకంఠ భూముల సర్వే ఫీజుల మినహాయింపు
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

**అగ్ర నగరంగా అమరావతి..**

ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని ఆయన అన్నారు. అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ-డెమెన్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు.

**అధికారులకు ఆదేశాలు..**

ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ ఈరోజు ఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు.

ముగిసిన కేబినెట్ సమావేశం..
### కీలక బిల్లులకు ఆమోదం!


పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఆగ్రహం
20 ఇంజనీరింగ్ పనులకు రూ.8821 కోట్లు ఆమోదం
హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు..
కేఎఫ్ డబ్బ్యు నుంచి రూ.16 వేల కోట్లు రుణానికి ఆమోదం

➤ 2వ పేజిలో..

## వైద్య రంగంలో అద్భుతం..

- క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి
- వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా
- ఫ్రీగా పంపిణీ చేయాలని నిర్ణయం!
- జనవరిలో రష్యన్ మార్కెట్‌లో అందుబాటులోకి

గామాలియా: క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది.



## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ



న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు.


➤ 2లో..

మహిళను అడ్డుపెట్టుకుని
## కోట్ల అవినీతికి.!
### ఫైబర్ నెట్లో కోట్ల అవినీతి..

- కీలకమైన ఫైల్స్ మాయం
- శాంతి సోదరి ఫైల్స్ అప్పగించారని అనుమానాలు

అమరావతి, (నినాదం)

ఏపీలో ఫైబర్ నెట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలకమైన ఫైల్స్ మాయం కావడం సంచలనం రేపింది. అందులోని కీలక సమాచారాన్ని ఓ ఫైబర్ నెట్ ఉద్యోగి విజయసాయి రెడ్డికి అప్పగించారని ఆరోపణలు వస్తున్నాయి. ఆ ఫైల్స్ అప్పగించిన ఉద్యోగి దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ శాంతి సోదరిగా గుర్తించారు. ఈకేసులో శాంతి సోదరిపై అనుమానాలు పెరిగాయి. వీరు దేవాదాయ శాఖలో పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. విజయసాయి రెడ్డి ప్రణాళిక ప్రకారమే ఆమెను అడ్డు పెట్టుకుని ఫైబర్ నెట్లో కోట్ల అవినీతికి పాల్పడినట్లుగా తెలుస్తోంది.



➤ 2వ పేజిలో..

ఆయన్ను ఎందుకు
## అరెస్ట్ చేయలేదు
నటి జత్వానీ కేసులో హైకోర్టు సంచలన వ్యాఖ్యలు




➤ 2వ పేజిలో..

ముంబై నటి జత్వానీని గత ప్రభుత్వంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులతో పాటు న్యాయవాది, ఏసీబీ, సీఐ వేధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. కానీ A2 నిందితుడు సీతారామాంజనేయులును మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇదే విషయాన్ని మిగిలిన నిందితులు ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఏపీ హైకోర్టు జడ్జి ప్రస్తావించారు.

రాష్ట్రంలో రెడ్ బుక్
## రాజ్యాంగం

### చంద్రబాబు పాలనలో ప్రశ్నిస్తే కేసులు
### స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయి
### వైసీపీ కార్యకర్తలెవరూ భయపడొద్దు
### వైసీపీ అధినేత జగన్ విమర్శలు
### పోరుబాటకు సిద్ధం కావాలని పిలుపు

**అమరావతి: చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన విజన్ 420 కాదని మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళిక కాదని దుయ్యబట్టారు. విజన్ పేరుతో రంగురంగుల కథలు చేస్తున్నారని.. బాబు విజన్ చూస్తే ఆశ్చర్యమేస్తుందని ఎద్దేవా చేశారు.**



ఉమ్మడి అనంతరపురం జిల్లాలోని నేతలతో సమావేశంలో మాట్లాడిన జగన్ ఎన్డీఏ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఆరు నెలలకే చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందిని జగన్ వ్యాఖ్యానించారు. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదన్నారు. అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం ధర్మం కాదనేది తన నమ్మకమని జగన్ ఉద్ఘాటించారు. ఐదేళ్ల మన పాలనలో చరిత్రలో ఎప్పుడూ జరగని మార్పులు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి అమలు చేశామన్నారు. ఆరు నెలల గడవకముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాలై కంటికి కనిపిస్తున్నాయని జగన్ దుయ్యబట్టారు. "ఆరోజు నేను ఎన్నికల్లో చెప్పాను. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే అని. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలపెట్టడమే అని.. ఇవాళ ఆరు నెలల తిరక్క ముందే అదే కనిపిస్తోంది. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒకటే మాట వినిపిస్తోంది. జగన్ పలావు పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు. పలావు,

➤ 2వ పేజిలో..

## యువత చేతిలోనే దేశ భవిష్యత్

### కష్టపడితేనే విజయం సొంతం
### విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు
### కుప్పం పర్యటనలో విద్యార్థులతో భువనేశ్వరి



కుప్పం: యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు.

➤ 2వ పేజిలో..

## ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

➤ 2లో..

డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ
దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

## పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

- ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో బిజెపి ఎంపిలకు గాయాలు
- ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు
- కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారనిభాజపా ఆరోపిస్తోంది.

# మహిళను అడ్డుపెట్టుకుని కోట్ల అవినీతికి పాల్పడ్డ విజయసాయిరెడ్డి.!

**అమరావతి, (నినాదం )**

ఏపీలో ఫైబర్ నెట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలకమైన ఫైల్స్ మాయం కావడం సంచలనం రేపింది. అందులోని కీలక సమాచారాన్ని ఓ ఫైబర్ నెట్ ఉద్యోగి విజయసాయి రెడ్డికి అప్పగించారని ఆరోపణలు వస్తున్నాయి. ఆ ఫైల్స్ అప్పగించిన ఉద్యోగి దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ శాంతి సోదరిగా గుర్తించారు. ఈ కేసులో శాంతి సోదరిపై అనుమానాలు పెరిగాయి. వీరు దేవాదాయశాఖలో పెద్ద మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. విజయసాయి రెడ్డి ప్రణాళిక ప్రకారమే ఆమెను అడ్డు పెట్టుకుని ఫైబర్ నెట్లో కోట్ల అవినీతికి పాల్పడినట్లుగా తెలుస్తోంది.



**ఇప్పటికే ఏడుగురు**

దీంతో ఈ వ్యవహారంలో విజయసాయిరెడ్డి పాత్రపై దృష్టి పెట్టి అధికారులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వం మారిన వెంటనే తాజాగా శాంతి సోదరిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ ఫైల్స్ ఎలా మాయమయ్యాయన్న విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఏసీబీ కోర్టు ఇప్పటికే ఏడుగురు నిందితుల ఆస్తులను అటాచ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. మొత్తం రూ. 114 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేయాలని న్యాయస్థానం సానుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ఏ1 గా వేమూరి హరికృష్ణ, ఏ11 గా టెరా సాఫ్ట్ ఎండీ తుమ్మల గోపీచంద్, ప్రమీల, ఏ25గా చంద్రబాబు పేర్లు నమోదయ్యాయి.

**సీఐడీ అనుమతి**

వీరి కుటుంబ సభ్యుల ఆస్తులను కూడా అటాచ్ చేసేందుకు సీఐడీ అనుమతిని కోరింది. ఇదిలా ఉండగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీం కోర్టు డిసెంబర్ 12న విచారణ చేపట్టింది. తదుపరి విచారణను జనవరి 17, 2025న జరగనుంది. ఈ కేసుకు సంబంధించిన అంశాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబును ఇప్పటికే ఆదేశించింది.

## సహజీవనం తప్పుడు విధానం..

బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేయలేదు

ఇద్దరు ఐపీఎస్‌లు కాంతిరాణా, విశాల్ గున్నీ, న్యాయవాది, ఏసీపీ, సీఐ తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా జడ్జి సంచలన ప్రశ్నలు సంధించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ2 మాజీ ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేయలేదు కదా అని నిలదీశారు. అనంతరం విచారణను కంటిన్యూ చేశారు.

**ముగిసిన కేబినెట్ సమావేశం..**

## కీలక బిల్లులకు ఆమోదం!


ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. నేడు 21 అంశాల ఎజెండాతో ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఇటీవల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా పై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పీడీఎస్ రైస్ విదేశాలకు తరలిపోకుండా తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్‌లో చర్చించారు. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి పనులను రద్దుచేసి తిరిగి మాడిఫై చేసిన 5 పనులకు రీ టెండర్లు పిలిచేందుకు, అగ్రిమెంట్ గడువు పొడిగించేందుకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజనీరింగ్ పనులకు రూ.8821 కోట్లు పరిపాలన అనుమతులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పనులు చేపట్టేందుకు రూ.24316 కోట్లు మంజూరు ప్రతిపాదనకు ఆమోదించారు. 176 మంజూరు కేడర్ స్ట్రెంత్‌ను నూతనంగా ఏర్పాటైన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు ఆమోదం తెలిపారు. ఏపీ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అమరావతి అభివృద్ధికి హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు కేఎఫ్ డబ్ల్యు నుంచి రూ.16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం లభించింది. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## అల్పపడ్డ అల్పపీడనం

**విశాఖపట్టణం, :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది. తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది.

## రాహుల్‌గాంధీపై కేసుకు

**న్యూఢిల్లీ:** పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలుపార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.



# యువత చేతిలోనే దేశ భవిష్యత్

**కష్టపడితేనే విజయం సొంతం**
**విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు**
**కుప్పం పర్యటనలో విద్యార్థులతో భువనేశ్వరి**



**కుప్పం:** యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యే వాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు. విద్యార్థులను చూస్తుంటే తనకు కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని భువనేశ్వరి అన్నారు. ‘నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటా యి. నేను చదువుకుంటున్న సమయంలో 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి. ఆటపాటలతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. ‘వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి‘ అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడిపడి ఉంటుందన్నారు. ‘కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి‘ అని వెల్లడించారు.‘ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపా÷-టò÷న్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు‘ అని తెలిపారు. ‘మా నాన్న నందమూరి తారకరామారావు పాలు అమ్మి వారి తల్లిదండ్రులకు హెల్ప్ చేసేవారు. అలానే చదువుకున్నారు. చంద్రబాబు కూడా కిలోమీటర్లు నడిచి, స్ట్రీట్ లైట్స్ కింద చదివేవారు. నా కొడుకు లోకేష్‌కు చెప్పాను, ఏదీ ఫ్రీగా రాదు అని. మొదట తల్లిదండ్రులు, గురువులు గౌరవించాలి. మిమ్మల్ని మోటివేట్ చేయాలని వచ్చాను. రాజకీయంగా కాదు. లోకేష్‌కు ఏది చెప్పానో అదే మీకు చెప్పాలని వచ్చాను. ఒక తల్లిగా వచ్చాను‘ విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి పేర్కొన్నారు. నా కుమారుడు లోకేశ్‌కి అదే చెప్పేదాన్ని అని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారని.. ప్రజలకు సేవ చేయాలని ఆయన తపిస్తారని భువనేశ్వరి అన్నారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని చెప్పారు. ‘పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యం. ఆయన్ను సొంత బిడ్డగా భావిస్తూ ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేం తీర్చుకోలేం. రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నాను‘ అని భువనేశ్వరి అన్నారు. అంతకుముందు శాంతిపురం మండలం శివపురం వద్ద సొంత ఇంటి నిర్మాణాన్ని భువనేశ్వరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, పెద్ద ఎత్తున తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో అద్భుతం..

**వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా**

రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్జ్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లినికల్ ట్రయల్స్‌లో కణతి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి.

రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

బిర్యానీ రెండూ పోయాయి. ఏమీ లేకుండా చంద్రబాబు రోడ్డు మీద నిలబెట్టాడు అన్న చర్చ నడుస్తోంది” అంటూ జగన్ కామెంట్స్ చేశారు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నించే స్వరాన్ని అణగ దొక్కుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయని ఆరోపించారు. లిక్కర్, శాండ్ మాఫియాతో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ పేకాట క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లుల మీద ఈనెల 27న ఆందోళనకు పిలుపునిచ్చామని జగన్ చెప్పారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు కూడా విడుదల చేయటం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రైమాసికాలు



గడిచిపోయాయని.. అయినా డబ్బులు ఇవ్వటం లేదని ఆక్షేపించారు.“ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. మనకూ తప్పనిసరిగా టైమ్ వస్తుంది. ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది. అప్పుడే మనం నాయకులుగా ఎదుగుతాం. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు ఉంటాయి. జైల్లో కూడా పెడతారు. నేను మీ అందరికీ చెబుతున్నాను. కష్టాలు ఎల్లకాలం ఉండవు. కష్టం తర్వాత సుఖం ఉంటుంది. ఏ కష్టం ఎవరికి వచ్చినా నా వైపు చూడండి. నన్ను 16 నెలలు పెట్టారు. ప్రతిపక్షం ఉండదు. అడిగే వాడు ఉండదని నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. మరలా మన టైం వస్తుంది. జమిలి వస్తుందంటున్నారు. దేనికైనా మనం సిద్ధమే. ఎవ్వరూ, ఎక్కడా భయపడొద్దు. దేన్నైనా ఢీకొందాం. మీ అందరికీ జగన్మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుంది” అని జగన్ భరోసానిచ్చారు.

**ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన**

# రూపాయి

**ముంబయి, :** మరోమారు రూపాయి విలువ దారుణంగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లు

**విచారణ ఫిబ్రవరికి వాయిదా**

**అమరావతి:** వైకాపా నేత సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులోవిచారణ జరిగింది. మొత్తం 4 పిటిషన్లపై వాదనలు సాగాయి. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల నేపథ్యంలో భార్గవ్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. దీంతో వాటిని క్వాష్ చేయాలని ఆయన పిటిషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. బీఎన్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా నోటీసులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేసింది. వర్రా రవీందర్ రెడ్డితో భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టించారనే ఆరోపణలున్నాయి. దీంతో భార్గవ్‌రెడ్డిపై పలుచోట్ల కేసులు నమోదయ్యాయి.

## అమిత్‌షాకు మంత్రిగా కొనసాగే హక్కు లేదు: సిపిఎం

**విజయవాడ, (నినాదం):** రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచేలా, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. భారత రాజ్యాంగం రూపశిల్పి అయిన డాక్టర్ అంబేద్కర్ గురించి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. దీనితో ఆయన మనువాద దృక్పథాన్ని బయటపెట్టారని మండిపడ్డారు. అమిత్ షాకు హోంమంత్రిగా కొనసాగే హక్కు లేదని సిపిఐ(యం) భావిస్తున్నదని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రజాతంత్రవాదులు, మేధావులు, లౌకిక, సామాజిక వాదులు సంఘాలు నిరసనలు తెలియజేయాలని కోరారు.

## వైకాపా తీరుతో ఫైబర్‌నెట్ దివాళా

**సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి**

**అమరావతి,(నినాదం):** వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ (ఏపీఎస్ఎఫ్ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మకు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24వేల కి.మీ మేర కేబుల్ వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5లక్షలకు పడిపోయిందన్నారు. ‘ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాలు బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చేశారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. మెను ఉద్యోగం నుంచి తొలగించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిధులు సమీకరించుకుంటాం. 'వ్యూహం' సినిమాను ÷బైర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ (ఆర్జీవీ)కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు. ఆ సినిమాకు 18 లక్షల వ్యూస్ వస్తే రూ.2లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.2.10 కోట్లు ఇచ్చారు‘ అని జీవీ రెడ్డి వివరించారు.

## ‘పెనుగొండ’కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

**ఆత్మీయ శుభాకాంక్షలు**



**గుంటూరు:** ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. దీపిక అభ్యుదయ ‘వ్యాస సంపుటి’కి గాను ఆయన ఈ అవార్డు పొందారు. గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్న పెనుగొండ 1985-90 మధ్యకాలంలో గుంటూరులో విశాలాంధ్ర విలేకరిగా పనిచేస్తుండగా తాను ఆంధ్రపత్రికలో పనిచేస్తుండే వాడినని, నాటి నుంచి కూడా తనకు ఎంతో సాన్నిహిత్యం వుందని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా తన ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. పెనుగొండ వారు తెలుగు సాహిత్యంలో చేసిన కృషికి గాను అజో-విభో కందాళం వారి ‘జీవన సాఫల్య పురస్కారం’ లభించింది. గతంలో అధికార భాషా సంఘం వారి తెలుగు భాషా పురస్కారం (2003)లో, ప్రజాకవి సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం (2003) లభించాయి. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారు. 2023లో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా పెనుగొండ గుర్తింపు పొందారు.

1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానం ప్రారంభించారు. ఆయన తొలి గ్రంథం “అనేక” 2004లో ప్రచురితం కాగా, విదిత 2014లో ప్రచురణయింది. దీపిక 2021లో ప్రచురించారు. దీపికలో పూర్తి సాధికారత కనిపిస్తుంది. ‘దీపిక’లో దర్శించిన విషయాలపై వొరప్రసాద్ (సాహితీ స్రవంతి) ఇలా వ్యాఖ్యానించారు. “తొలి, మలితరం తెలుగు కథలు” సంకలనం గురించి దీపిక వివరంగా చర్చించింది. తప్పులకు రుజువులు చూపిస్తూ సరిచేసిన వ్యాసం విలువైన సమాచారం ఇస్తుంది. పివి నరసింహారావు రాసిన ‘గొల్ల రామవ్వ’ కథను హరితకాంశాల నేపథ్యంలో విశ్లేషించారు. గురజాడ సాహిత్యం - పర్గీకరణలు రాయలును యుగకర్త అనడములోని సాహిత్య కులము బయటపెట్టారు. “వైతాళికులు” సంకలనం వివాదంలో విస్మరణకు గురైన కవితా సంకలనం “కల్పన”ను పాఠకులకు పరిచయం చేశారు. పరిశోధకులకు ఈ దీపిక నిజంగానే కరదీపిక.

## తుగ్లక్ నిర్ణయాలతో ఏపీకి రాజధాని లేకుండా పోయింది

వైసీపీ అసంబద్ధ నిర్ణయాలతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ విమర్శలు చేశారు. రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అంతర్జాతీయస్థాయిలో తెలుగు ప్రజలు గర్వపడే విధంగా పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. దాంట్లో భాగంగానే ప్రపంచబ్యాంక్ , హడ్కో, కేడబ్ల్యూఎఫ్ నిధులతో రూ. 33,137 కోట్లతో 45 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు ఏపీసీఆర్డీఏకు కేబినెట్ అనుమతి ఇచ్చిందన్నారు.

గత జగన్ రెడ్డి ప్రభుత్వం, స్వచ్ఛమైన త్రాగు నీటి కోసం, కేంద్రం అందించిన జల్ జీవన్ మిషన్ని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. నాడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష నుంచి లక్షన్నర కోట్లు ఈ పథకం కింద నిధులు కేంద్రం నుంచి తీసుకోగా జగన్ సర్కార్ కేవలం రూ. 27 వేలు కోట్లు మాత్రమే తీసుకుని వాటిలో కేవలం రూ. 4వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని వెల్లడించారు.

475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం

475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించే పథకానికి ఆమోదం తెలిపినట్టు వివరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 1.41 లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని తెలిపారు. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష

**- సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్ - అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి**

**- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ అంబెద్కర్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్‌ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించ పరచడమేనని అన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని అన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలి: ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రావణ్ ,నాయకులు సిపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్,సిపెల్లి దిలీప్, ఇమ్రాన్, సూరజ్ ,సిద్దార్థ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారుల తప్పిదామా...
# లేక వారి క్రింద సిబ్బంది నిర్లక్ష్యమా...

**- ఎలక్షన్ కమీషన్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి:మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్19(ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల నియోజకవర్గం ఉమ్మడి నాలుగు జిల్లాలు ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్ నమోదు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం అందరూ కూడ డిగ్రీ పాసైన సర్టిఫికెట్లు, ఫోటో, ఆధార్ కార్డు, తప్పనిసరిగా ఇవి పెట్టి నమోదు చేసుకోవాలని ఎలక్షన్ కమిషన్ వారు చెప్పడం జరిగింది.ఈ జనవరి లో ఓటర్ జాబితా వస్తుంది కానీ జాబితా ఇప్పటి వరకు చూస్తే తప్పుల తడక లాగ ఉందని,ఒక్కోకరి పేర్లు రెండు చోట్ల మూడు చోట్ల నాలుగు చోట్ల ఇలా ఒక్కరి ఓటు దాదాపు ఎనిమిది సార్లు నమోదు అయి ఉందని,ఇది ఎన్నికల అధికారుల తప్పిదామా లేక వారి క్రింద సిబ్బంది నిర్లక్ష్యం ఉందా అనేది ఎలక్షన్ కమీషన్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి.ఇది మన కరీంనగర్ జిల్లాకే పరిమితం అయ్యింది కాదు ఈ సమస్య నాలుగు జిల్లాలకు సంబంధించిన విషయంమే, ఓటర్ లిస్టులో అన్ని తప్పదాలే ఉన్నాయి. కనుక అధికారులు ఇప్పటికైన ఈ విషయంలో దృష్టిలో ఉంచుకుని సరైన విచారణ చెయ్యాలి.మరి ఇది తప్పిదామ లేక మేము పెద్దఎత్తున ఓట్లు నామోదు చేయించాము అని చెప్పుకునే అభ్యర్థుల తప్పిదాల అనే విషయాన్ని అధికారులు తేల్చి చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి నాలుగు జిల్లాలలో మొత్తం వేల సంఖ్యలో ఇలా ఒక్కరిది రెండు సార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు నామోదు అయి ఉన్నాయి ఒక ఓటు ఒక ఆధార్ కార్డు అని చెప్పే అధికారులు ఒక్కరూ ఇన్ని ఓట్లు ఎలా పొందా గలిగినారో తెల్చి చెప్పాలి అని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పోన్నం అనీల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెంద్యాల మహేష్, సాయిండ్ల కొమరయ్య, బుడిగె పర్శరం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరులో విద్యుత్ వినియోగదారులకు లోక్ అదాలత్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.వి వేణుగోపాలచారి, సి జి ఆర్ ఎఫ్ సభ్యులు కె. రమేష్, ఆర్.చరందాస్, ఎం. రామారావు పాల్గొనగా పలువురు వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులను చైర్మన్ వేణుగోపాలచారికి అందించడంతో వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని, ప్రజలు తిరిగే ప్రదేశాలలో ట్రాన్స్ఫార్మర్లు ఉంచకూడదని అధికారులకు సూచించారు. అనంతరం ఎన్.వి వేణుగోపాలచారి మాట్లాతూ...... రైతులు, విద్యుత్ వినియోగదారుల నుండి 6 ఫిర్యాదులు రాగా అందులో 4 తక్షణమే పరిష్కరించి 2 ఫిర్యాదులు త్వరలో పరిష్కారిస్తామని, సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరించని యెడల తగిన ఆధారాలతో లిఖితపూర్వకంగా హనుమకొండలోని నక్కలగుట్ట సి జి ఆర్ ఎఫ్ కార్యాలయానికి నేరుగా లేదా తపాలా ద్వారా, టీఎస్ ఎన్పీడీసీఎల్ వెబ్సైట్లో, ఈమెయిల్ ద్వారా 944 08 11 299, 833 923840, 9491307004 నెంబర్లలో వినియోగదారులు ఫిర్యాదు చేస్తే నమోదు చేసుకుని రశీదు ఇచ్చి సంబంధిత అధికారుల వివరణ తీసుకున్న 45రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అలుగునూర్ డి.ఈ తిరుపతి, ఏ.డి శ్రీనివాస్, ఎస్.ఈ రమేష్ బాబు. మానకొండూరు ఏ.ఈ సత్యనారాయణ, అలుగునూర్ ఏ.ఈ వీరాచారి, చెంజర్ల ఏ.ఈ జి. లక్ష్మణమూర్తి, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు రైతులు విద్యుత్ వినియోదారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం

**- అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి -**

**రాజ్యాంగ నిర్మాతను బీజేపీ ప్రతి సారి హేళన చేస్తోంది**





**పెద్దపల్లి, డిసెంబర్ 19 ( ది క్రైమ్ న్యూస్ ):** అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది. లోకసభ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డా. బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో, రాష్ట్ర మంత్రులతో మరియుసహచర ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో కలిసి స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కలసి పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి..
# ప్రాణదాతలుగా నిలవండి

**- బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజ్జంకి.నరేష్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రస్థుత ఆధునిక యుగంలో కూడా రక్తదానం చేయడంలో కొంత మంది యువత ఆలోచనలు హాస్యాస్పదంగా ఉన్నాయని బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెజ్జంకి నరేష్ విశ్వకర్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. అత్యవసర చికిత్స నిమిత్తం రక్తం అవసరమై కరింనగరులోని చల్మెడా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషేంటుకు రక్తదానం చేసిన హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయి కుమారును గురువారం అభినందించిన ఆయన, అనంతరం మాట్లాడుతూ, బి2 ఫౌండేషను ద్వారా ఇప్పటివరకు 650మందితో రక్తదానం చేయించడం జరిగిందన్నారు.యువత స్వచ్ఛందంగా రక్తదానం కొరకు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షను వెలిబుచ్చారు. రక్తదానం చేసినవారు మరణిస్తారనే అపోహను వీడాలనియువతకు ఆయన హితవు పలికారు. 140కోట్ల మందిగల దేశంలో ఇప్పటికీ సమయానికి రక్తం దొరక్క మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరు రక్తదానం చేయడంవల్ల ప్రాణాపాయస్థితిలో ఉన్నవారి ప్రాణాలకు రక్షించి మరుజన్మ ఇచ్చిన వారవుతారని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి



**పెద్దపల్లి, డిసెంబర్ 19 ( ది క్రైమ్ న్యూస్ ):** ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొడుతూ ప్రజల ఆస్తులకు భంగం కల్పిస్తున్న రౌతు కవిశ్వర్ పై చర్యలు తీసుకోవాలిని జిల్లాల ప్రశాంత్ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిడిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని జీలకుంట గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటిగా విధులు నిర్వహిస్తున్న రౌతు కవిశ్వర్ అనే ఉపాధ్యాయుడు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకొని క్రైమ్ నెంబర్ 147/2024, సెక్షన్.329(4), 324(4) ఆర్ డబ్ల్యూ 3(5). బి ఎన్ ఎస్ చట్టం ప్రకారం పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదయ్యిందని ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని జిల్లా డీఈవో కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రజల మధ్య వైశాల్యాలు రెచ్చగొడుతూ ప్రజల ఆస్తులకు భంగం కల్పిస్తున్నాడు కావున అతనిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరారు ఓదెల మండలం ప్రాథమిక పాఠశాలలో రౌతు కవిశ్వర్ ఎస్జిటి టీచర్ గా తన సొంత గ్రామం అయినటువంటి జీలకుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు అదే గ్రామానికి చెందిన ఆకునూరి కొమరయ్య తండ్రి మొగిలయ్య యొక్క ఇంటి స్థలంలోకి అక్రమంగా అనుమతి లేని వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి ప్రజలను సమీకరించి అనధికారికంగా ఆకునూరి కొమరయ్య ఇంటి స్థలంలోని ప్రహరీ గోడను కూల్చివేసి 25 వేల రూపాయల నష్టం చేశారు. ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో వారు ప్రభుత్వ ఉపాధ్యాయుడైన రౌతు కవిశ్వర్ పై కేసు నమోదు చేశారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రౌతు కవీశ్వర్ టీచర్ ఉద్యోగంలో ఉంటూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల మధ్య వైశాల్యాలు రెచ్చగొడుతున్నాడని అతనిపై తక్షణమే విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అర్నకొండ ఆదిత్య రాజువినయ్ తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## జమిలితో పాటు..మరిన్ని సంస్కరణలు ఆవశ్యం !

రాజకీయ సంస్కరణల విషయంలో అన్ని పార్టీలదీ ఒకటే దారి. తమకు అనుకూలంగా చట్టాలను మార్చు కుంటున్నారు. అన్నీ ఒకే తాను ముక్కలు గనక వాటి గురించి అంతా తలూపుతున్నారు. ఇప్పుడు జమిలి ఎన్నికల విషయంలో రాజీపడ్డట్లు కనిపించినా అందరికీ అవసరమే. కాకపోతే తరచూ ఎన్నికలను రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, అధికారం పొందేందుకు మాత్రమే వాటి తాపత్రయం తప్ప..ప్రజలపై ప్రేమతో కాదు. ఇకపోతే జమిలితో పాటు అనేక సంస్కరణలు తేవాల్సి ఉంది. ప్రధానంగా రాజ్యాంగం,దేశంపై అవగాహన లేని క్రిమినల్ చరిత్ర ఉన్నవారు కూడా రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. వీరిని ఎన్నికలకు దూరం పెట్టగలగాలి. చదువు సంధ్యలు లేకుండా ఏకంగా పార్లమెంటులో అడుగుపెడుతున్నారు. అలాగే ఒకటికి మించి రెండుమూడు చోట్ల పోటీ చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలి. ఎందుకంటే కనీసం మూడుచోట్ల లేదా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీంతో గెలిచాక ఒకటి వదులుకున్నా, దాని ఖర్చు ప్రజలపై పడుతోంది. ఇలా పోటీ చేసి, రాజీనామా చేస్తే ఆ ఖర్చును వ్యక్తి లేదా, పార్టీ భరించేలా నిబంధన పెట్టాలి. లేదా అలాంటి వెసలుబాటు లేకుండా చేయాలి. మరో విషయం ఏమంటే ఎమ్మెల్యేలు,ఎంపిల జీతభత్యాలు, పెన్షన్లను రద్దు చేయాలి. వారికి ఇచ్చే భత్యాలు కూడా లెక్కకు మించి ఉంటున్నాయి. ఈ జమిలి ఎన్నికల సంస్కరణలోనే వీటిని చేర్చాలి. అప్పుడే రాజకీయ సంస్కరణకు అర్థం ఉంటుది. జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు. కనక దేశాభివృద్ధికి దోహద పడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. ఇది ముమ్మాటికీ నిజం. తరచూ ఎన్నికల వల్ల ఖజానా గుల్ల కావడంతో పాటు, ప్రజలను సమస్యల నుంచి తప్పిస్తున్నారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియ సరళతరం కానుంది. ఓ రకంగా చెప్పాలంటే అది అభివృద్ధికి మరింత ఊతమిస్తుంది. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు తప్ప..తమ హయాంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. అందుకే ప్రజలు తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో ఇంకా అనేక ప్రతిపాదనలను జోడించి రాజ్యాంగ సవరణకు పూనుకో వాలి. సమిలి కార్యరూపం దాలిస్తే..ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది. ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయడంలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలి. అయితే జమిలి ఒక్కటే పరిష్కారం కాదు. తరచూ ఎన్నికల నిరోధంతో పాటు, రాజకీయ పార్టీల పెత్తనానికి కళ్లెం వేయగలిగేలా చూడాలి. ప్రజాధనం వృధాను అరికట్టగలగాలి. ఈ క్రమంలో దేశంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చకు తెరపడింది. ఎట్టకేలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఒకే దేశం - ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టారు. అంతకుముందు ఈ రెండు బిల్లులకు డిసెంబర్ 12న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఈ బిల్లును డిసెంబర్ 17న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు అమలయ్యాక ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే ఆ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చాలా మందిలో మెదులుతోన్న ప్రశ్న.రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయిన తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా పని చేస్తుందనేది ఆ ప్రశ్నలలో ఒకటి. ఈ బిల్లు అమలు తర్వాత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే, ఏం చేయాలి అన్న విషయాన్ని చర్చించాలి. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో అనేక రకాల నిబంధనలు రూపొందించారు. అవిశ్వాస తీర్మానం వల్లనో, లేదా మరేదైనా కారణంతోనో ప్రభుత్వం పడిపోతే.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తారనే నిబంధన కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, ఆ సమయంలో ఆ రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కొత్త అసెంబ్లీ పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా ఎన్నికల నిర్వహణకు ముందు అవసరమైన అన్ని అవసరాలను పూర్తి చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ను బిల్లులో ఆదేశించింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఎన్నికల సంఘం కూడా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని బిల్లులో వివరంగా తెలిపింది. బిల్లులో తెలిపిన నిబంధన ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీని మధ్యలోనే రద్దు చేయాల్సి వస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. బిల్లులో ఆర్టికల్ 82 (ఎ), 172, 327లను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన 82 (ఎ)లో ఉంది. ఇది కాకుండా, 83లో పార్లమెంటు సభల పదవీకాలానికి సంబంధించిన నిబంధన కూడా ఉంది. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని కూడా చట్టంలో పేర్కొన్నారు. అయితే 2029 లోక్‌సభ ఎన్నికలు మునుపటిలా నిర్వహించనున్నారు. ఆ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలులోకి వస్తుందని తెలుస్తోంది. ఈ బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో బిల్లుపై చర్చలో జేపీసీకి అభ్యంతరం లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయడంతో దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించారు. సమిలితో పాటు పైన ప్రస్తావించిన అనేక అంశాలను చట్టంలో పొందుపరిస్తేనే బిజెపి చిత్తశుద్ధి చాటుకోగలదు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఇందుకోసం పట్టబట్టాల్సి ఉంది.

# కొత్త ఏడాదిలో మహాకుంభమేళా



### అఖారాల పర్యవేక్షణతో కఠిన ఆంక్షలు

అలహాబాద్ : కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చ ర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టు పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఖారాస్‌లోని అన్ని ప్రవేశాల వద్ద పోలీసులను మోహరింప జేస్తామని.. తాము చేసిన మార్గదర్శకాలను పాటించేలా చూస్తామని నాగ సన్యాసులు చెప్పారు. ఎవరైనా దోషులుగా తేలితే శిక్ష అనుభవించాల్సిందే నని చెప్పారు. అఖారాకు చెందిన మహిళా సన్యాసి దివ్య గిరి ఈ మార్గదర్శకానికి మద్దతు ఇస్తూ మహిళా సన్యాసుల అఖారాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అఖారా వెలుపల ఒక మహిళా సాధువును ఉంచుతామని వారు వారి నుదిటిపై తిలకం పెట్టుకున్న తర్వాత మాత్రమే లోపలికి అనుమతించనున్నామని చెప్పారు. ÷ారతీయ సంస్కృతి త్రివేణీ సంగం పవిత్రతను కాపాడేందుకు ఈ చర్య తీసుకున్నట్లు నాగ సన్యాసులు స్పష్టం చేశారు. నాగ సన్యాసిలు తమ అఖారాలు దీనితో సంబంధం ఉన్న సాధువులు మొత్తం జాతర ప్రాంతాన్ని గమనిస్తారని చెప్పారు.

# వ్యవసాయాభివృద్ధికి తక్షణ చర్యలు

### పంటలకు కనీస మద్దతు ధరల స్థిరీకరణ ముఖ్యం
### పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ వెల్లడి

న్యూఢిల్లీ : వ్యవసాయ చట్టాలు తీసుకుని వచ్చినప్పుడు ప్రధాని మోడీ కనీసం ఏ ఒక్కరితోనూ చర్చించలేదు. దేశవ్యాప్తంగా నిరసనలు రావడంతో దానిని వెనక్కు తీసుకున్నారు. అప్పుడు చట్టంలోని మంచిని గానీ చెడును గానీ పార్లమెంటులో కనీసంగా అయినా చర్చించలేదు. ఈ క్రమంలో పంటలకు అందిస్తున్న కనీస మద్దతు ధరలకు (ఎంఎస్‌పి) చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని వ్యవసాయం, పశుసంవర్ధకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని అన్నదాతలు, పలు రైతు సంఘాలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కోరుతూ శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద రైతులు ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ సిఫారసు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, జలంధర్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చెన్నీ నేతృత్వంలోని కమిటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించిన గ్రాంట్ల డిమాండ్లపై లోక్‌సభకు తన తొలి నివేదికను అందజేసింది. నిజానికి మద్దతు ధరలతో పాటు, వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు రావాల్సి ఉంది. రైతులకు మద్దుతతో పాటు, వ్యవసాయ ప్రోత్సాహకాలు అందాలి. అలాగే దేశంలో ఆహారధాన్యాల దిగుబడిని పెంచుకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే వీటి దిగుబడులు తగ్గించుకోవడం ద్వారా దేశీయంగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.దేశంలో వ్యవసాయ సంస్కరణలు, రైతుల సంక్షేమం కేంద్రంగా జరుగుతున్న చర్చలో ఎంఎస్‌పీల అమలు కేంద్ర బిందువుగా ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది. ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పిస్తే దేశంలో రైతుల ఆత్మహత్యలను తగ్గించవచ్చునని పేర్కొంది. రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం, మార్కెట్‌లో నెలకొంటున్న అస్థిర పరిస్థితుల నుండి వారికి రక్షణ కల్పించడం, రుణ భారాన్ని తగ్గించడం ద్వారా ఆత్మహత్యల నుండి రైతులను కాపాడవచ్చు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంఎస్‌పిలకు చట్టబద్ధత కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది. రైతుల ఇక్కట్లకు, ఆత్మహత్యలకు రుణభారమే కారణమని కమిటీ అభిప్రాయపడింది. అన్నదాతలు, వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేసేందుకు ఓ పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచించింది. 2021-22, 2024-25 మధ్యకాలంలో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు అధిక కేటాయింపులు జరిపినప్పటికీ కేంద్ర ప్రణాళికా వ్యయంలో ఈ శాఖ వాటా 3.53 శాతం నుండి 2.54 శాతానికి తగ్గిపోయిందని కమిటీ అందజేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కమిటీ కోరింది. పిఎం -కిసాన్ పథకానికి అందిస్తున్న వార్షిక మద్దతును రూ.6,000 నుండి రూ.12,000కు పెంచాలని కూడా సిఫారసు చేసింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అందేలా చూడడానికి సాధ్యమైనంత త్వరగా జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, దీనివల్ల వారికి లభించాల్సిన హక్కులు దక్కుతాయని కమిటీ తెలిపింది. ఇకపోతే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వేతనాలు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా లేవని పార్లమెంటరీ ప్యానెల్ తెలిపింది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్ తన నివేదికను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్పించింది. ఈ పథకం కింద 2008 నుంచి చెల్లిస్తున్న వేతనాలపై ప్యానెల్ అధ్యయనం చేసింది. తక్కువ వేతనాలు, ఆలస్యంగా చెల్లింపులు చేయడం కార్మికుల్ని నిరుత్సాహపరుస్తుంది. మెరుగైన వేతనాలు ఇచ్చే ప్రాంతాలకు వలస, పనికోసం వెళ్లడానికి ప్రేరేపిస్తుందని ప్యానెల్ పేర్కొంది. ఉపాధి వేతనాల స్థిరీకరణ కోసం ఇప్పటి వరకూ బేస్ రేట్‌ను సవరించలేదని ప్యానెల్ విమర్శించింది.


# పేర్నినాని చుట్టూ బియ్యం అక్రమాలు

### బియ్యం మాయంపై దర్యాప్తు ముమ్మరం
### ఎవ్వరినీ వదలబోమంటున్న మంత్రులు

అమరావతి : చవక బియ్యం పథకం ఓ మాఫియాలా తయారయ్యింది. రాజకయీ పార్టీల నేతలకు ఇదో ఆదాయ వనరుగా మారింది. అలాగే దీనిద్వారా వేలకోట్లు దుబారా అవుతున్నా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. రూపాయి బియ్యంతో వేలకోట్లు సంపాదిస్తున్నారు. ఎవరికి వారు దీనిపై ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. ఈ క్రమంలో రేషన్ బియ్యం దారిమళ్లింపు కథా వ్యవహారం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. పేర్నినాని కుటుంబం చుట్టూ ఇది తిరుగుతోంది. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పట్టుబట్టడంతో వ్యవహారం మెల్లగా బయటకు వచ్చింది. చివరకు ఇది హైకోర్టులో విచారణకు వచ్చింది. తాము తప్పు చేయలేదు కాబట్టే బియ్యం మాయంపై లేఖరాశామని పేర్నినాని ప్రకటించి ఊరుకున్నా, ఆయన దీని నుంచి తప్పించుకోలేరని అర్థం అవుతోంది. ఆయన భార్య ఇప్పటికీ అజ్ఞాతం వీడలేదు. అడ్డంగా దొరికిపోయాక బుకాయించడం దేనికని అధికారపార్టీ ప్రశ్నిస్తోంది. పేదల బియ్యాన్ని బుక్కినవారినెవ్వరినీ వదిలే ప్రసక్తే లేదని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్..మరోమంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం మెడకు రేషన్ బియ్యం వివాదం చుట్టుకుంది. మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో నాని సతీమణి పేరుతో ఉన్న గోడౌన్‌లో బియ్యం మిస్సింగ్ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడౌన్‌లో 187 టన్నుల రేషన్ బియ్యం మాయమయ్యాయి. అయితే, తమ గౌడౌన్‌లో మాయమైన బియ్యం ధర ఎంతో చెప్తామని కృష్ణాజిల్లా జేసీకి లేఖ రాయడం సంచలనంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో గత నెల 28, 29 30 తేదీల్లో పౌర సరఫరాల శాఖ అధికారులు ఎంఎల్‌ఎస్ పాయింట్లలో తనిఖీలు చేపట్టగా 187 టన్నుల తేడా ఉన్నట్లుగా గుర్తించారు. కోటి డెబ్బై లక్షల రూపాయలు చెల్లించాలంటూ నోటీసులు పంపారు . దీంతో మాజీ మంత్రి పేర్ని నాని కోటి రూపాయల డీడీలు తీయించి ఈ నెల 14న జేసీ కార్యాలయంలో అందజేశారు. మరో 70 లక్షల రూపాయలను సోమవారం చెల్లించారు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి రూ.1.7 కోట్ల డీడీలను అధికారులకు అందజేశారు. ఈ వ్యవహారంలో గోడౌన్ ఓనర్ గా ఉన్న జయసుధ పై క్రిమినల్ కేసు నమోదు చేశారు పోలీసులు దీంతో పేర్ని సతీమణి జయసుధ, తనయుడు కృష్ణమూర్తి అజ్ఞాతంలోకి వెళ్లారు. మచిలీపట్నం జిల్లా కోర్టులో జయసుధ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీని విచారణను ధర్మాసనం తిరిగి 19కు వాయిదా వేసింది. రెండు రోజులు తర్వాత పేర్నినాని అజ్ఞాతం వీడారు. సోమవారం తన ఇంటికి చేరుకోవడంతో వైసీపీ నేతలు ఆయనను పరామర్శించారు . బియ్యం లెక్కల్లో తేడాలు ఎందుకు వచ్చాయో తనకు తెలియదని పేర్ని నాని అంటున్నారు. తాము తప్పు చేయలేదు కాబట్టే బియ్యం మాయంపై లేఖరాశామని పేర్నినాని చెప్పారు. మరోవైపు పేర్ని జయసుధ పేరుతో రేషన్ నిల్వలు ఉన్న గోడౌన్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని మార్కెటింగ్ గోడౌన్లకు తరలించారు. తర్వాత లెక్కలు చూసి తేడాలుంటే కేసులు పెడతామని అధికారులు అన్నారు. పేర్నినాని కేసులో కక్ష సాధింపులేమీ లేదన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.. 4వేలకు పైగా బ్యాగులు మిస్ అయినట్టు గుర్తించామన్నారు. దర్యాప్తు తర్వాత చట్టప్రకారం పేర్ని నాని కుటుంబంపై చర్యలుంటాయన్నారు. మరోవైపు తమ నేతలను కూటమి ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేసిందంటోంది వైసీపీ. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వేధింపులకు పాల్పడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తంగా స్టెల్లా అనే నౌకలో ఈ బియ్యం దొరకడం మరో ట్విస్ట్. మొత్తంగా గత ఐదేళ్లుగా బియ్యాన్ని సముద్రాన్ని దాటించారు. తెలంగాణలో సైతం హోటళ్లకు ఈ బియ్యం కల్పతరువుగా మారింది.

# గోపికల పిక గీతికలు

అరవిందాక్షుడు గోవిందుని స్వరూపానందాన్ని వైష్ణవ శాస్త్రాలలో 'ఆహ్లాదినీ శక్తి' అని అంటారు. ఈ శక్తి సార సర్వస్వమే ప్రేమ. ఈ ప్రేమ యొక్క పరమ ఫలమే భావం. ఈ భావ పరిపూర్ణతయే మహాభావం. ఈ మహాభావమే రాధాదేవి! ఆరాధనా స్వరూపురాలైన రాధను కూడా కాదని వదలి యాదవ శిరోరత్నం అబాధంగా- అడ్డులేక అంతర్ధానమవడానికి ప్రధాన కారణాలు రెండు అని వ్యాఖ్యానం.. రాధను వదలివేస్తే ఆమెను చూచిన యెడల భగవానుని వియోగ బాధను అనుభవిస్తున్న గోపికల ప్రాణాలు నిలుస్తాయి. రెండోది.. రామావతారంలో సతీ-సీతా వియోగంలో రాముడు రోదించాడు. ప్రతి (మారు)గా కృష్ణావతారంలో రాధ, గోపికలు విలపించారు. శుక ఉవాచ.. పరీక్షిన్మహారాజా! ఈ విధంగా ఆ గోప వనితలందరూ బృందావనంలో భగవంతుని, వనజాక్షుని- నందసూనుని ఎంత వెదికినా కనలేకపోయారు. ఆ ఘనశ్యాముని వైభవోపేతమైన గుణగణాలను, లీలలను వర్ణించి పాడుతూ తమ మనోవాక్కాయ కర్మలను ఆ మా-లక్ష్మీ పతి కృష్ణుని మీదనే చేర్చి, ఇళ్లకు వెళ్లాలన్న ఇచ్ఛలు- కోరికలు కూడా వీడి, స్వచ్ఛమైన ఆ యమునా తీరంలోని ఇసుక తిన్నెల వద్దకు వచ్చారు. సిరిమగని- వెన్నుని (హరి) సాక్షాత్కారానికై పరితపిస్తూ గోప గరిత (వనిత)లు గీతములు పాడారు. గానంలో రోదనం, రోదనంలో గానం- అవే గోపీ హృదయ గీతికలు. ఇందు (చంద్ర)ముఖులు ఎందరున్నా అందరి ఆంతర్యం సమానమే కాన, అందరి గళమూ, గానమూ ఒక్కటయ్యాయి. పరమాత్మకు పన్నీరు కన్నా భక్తుల కన్నీరంటేనే మక్కువ ఎక్కువ. సంస్కృత భాగవతంలో ఈ గోపికా గీతికలు 'కనక మంజరి' అనే ఛందస్సులో కూర్చబడినాయి. కనక మనగా ధత్తూరం- ఉమ్మెత్త. ఉమ్మెత్తను తింటే ఉన్మాదం- మత్తు కలుగునట్లుగ ఈ ఛందస్సులో మాధవుని స్తుతిస్తే మనిషి మనసు ప్రపంచాసక్తిని వదలి, విరక్తి చెంది పరమాత్మయందు నిశ్చలమై నిలిచిపోతుంది.



ఆధ్యాత్మికం

# రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ

## - ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి
## - పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి రామగుండం సిపి ఎం.శ్రీనివాస్






**గోదావరిఖనిక్ క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం సర్కిల్ ఆఫీస్ రామగుండం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఈరోజు తనీఖీ చేసారు తనీఖీ లో భాగంగా రామగుండం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ కమిషనర్ డిసిపి ఎసిపి కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు నిందితుల అరెస్ట్ రౌడీ షీటర్ల వివరాలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను రోడ్డు ప్రమాదాల నివారణకు నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు పోలీస్ కమిషనర్ గారు సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు ముందస్తు సమాచార సేకరణ అవరమని బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు బ్లూ క్లోట్స్ పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని గంజాయి మత్తు పదార్థాల సరఫరా విక్రయం అక్రమ రవాణా సేవించడం వంటి వాటిపై అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖిల్లో పెద్దపల్లి దికిపిఒ చేతన ఐపిఎస్ దావరిఖని ఎసిపి ఎం.రమేష్,రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ రామగుండము ఎస్ఐ సంధ్యారాణి ఎన్టిపిసి ఎస్ఉ ఉదయ్ కిరణ్ అంతర్గం ఎస్ ఐ వెంకట్ ఉన్నారు.

# గృహజ్యోతి ఉచిత విద్యుత్ ఉత్తమాటేనా ?

## - గ్యాస్ బండ భారం భరించాల్సిందేనా - ప్రజా పాలనలో సంక్షేమ పథకాల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ అని చెప్పి ఆ ఊసే ఎత్తని కాంగ్రెస్ ప్రభుత్వం




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకొని సంబరాలు చేస్తుంటే కరెంటు బిల్లులు గ్యాస్ బండ భారంతో పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలలో భాగంగా 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగించే వారికి గృహజ్యోతి పథకం ద్వారా జీరో బిల్లులు వర్తింప చేస్తామని ఈ పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు కానీ ఎన్నికల ముందు దరఖాస్తు చేసుకున్న వారికే గృహజ్యోతి జీరో బిల్లు రాకపోగా, ఏడాదికాలంగా ఎదురుచూస్తున్న అర్హులైన పేద ప్రజలు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేద్దామంటే ప్రభుత్వం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందని ద్రాక్ష లాగే మిగిలాయని ఆవేదన చెందుతున్నారు. ఓవైపు కరెంటు బిల్లులు మరోవైపు వంటగ్యాస్ భారంతో పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. అనేక సంక్షేమ పథకాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై సంబరాలు జరుపుతుంటే కరెంటు బిల్లుల మోత గ్యాస్ బండ భారంతో పేద మధ్యతరగతి ప్రజలు అరిగోస పడుతున్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ఆయా మండల పరిషత్, గ్రామపంచాయతీ కార్యాలయాలల్లో అందజేసినప్పటికీ అప్పటి ఇన్చార్జులు దరఖాస్తులను అప్లోడ్ చేయకపోవడంతో గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సబ్సిడీ తదితర సంక్షేమ పథకాలకు దూరమయ్యామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పెద్దపల్లి జిల్లాలో చాలావరకు దరఖాస్తులను అప్లోడ్ చేయకపోవడంతో కాళ్ళ చెప్పులు అరిగేలా మున్సిపల్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీల కార్యాలయాల చుట్టూ కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగిన మీ దరఖాస్తులు అప్లోడ్ కాలేదని మళ్లీ దరఖాస్తుల ప్రక్రియ మొదలైనప్పుడు దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో ప్రజలు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. చాలీచాలని వేతనాలతో అద్దె నివాసాలలో బతుకులు వెల్లదిస్తున్న పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సంక్షేమ పథకాలతో తీపి కబురు అందించింది అంటే, ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆయా కొంతమంది ఇన్చార్జిలు సైట్ లో అప్లోడ్ చేయకపోవడంతో దేవుడు కరుణించినా పూజారి వరమీయ నట్లు పేద ప్రజల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించి అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరుతున్నారు.

# అప్పుడు ఊదరగొట్టి ఇప్పుడు బెదిరిస్తున్నారు

## - సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి - కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికలకు ముందు హామీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు ఆ తర్వాత హామీల గురించి నిలదీస్తున్న వారిని బెదిరింపులకు గురిచేయడం పట్ల భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి ధ్వజమెత్తారు. తమకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పది రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని గురువారం గుజ్జుల పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు నెరవేర్చాలని అన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు బిజెపి అండగా ఉంటుందని, అసెంబ్లీలో ఈ విషయాన్ని చరంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. రాజ్యాంగబద్దంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను ఆయన ఎండగట్టారు. ఉద్యోగులను బెదిరింపులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని గుజ్జుల హెచ్చరించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, మండల అధ్యక్షులు పర్స సమ్మయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, అక్కేపల్లి క్రాంతి కుమార్, శివంగారి సతీష్, బెజ్జంకి దిలీప్, రాజవీర్, ఎండి ఫహీం, సందీప్, మోర మనోహర్, మొండెద్దుల జగన్, ముత్యాల సంతోష్ లతో పాటు రాష్ట్ర నాయకులు కుంబాల సుధాకర్, కేజీబివి రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు సుందరగిరి శ్రీనివాస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, పాల్గొన్నారు.

# బాబా భక్తుడి కాలినడక

## - 14 రోజులు సాగిన పాదయాత్ర



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** అమీన్ పూర్ బీరంగూడ నివాసి మాధవ షిరిడి సాయిబాబా కు మహాభక్తుడు, బిల్డర్ గా నిర్మాణ రంగంలో స్థిరపడిన మాధవ్ ఈనెల డిసెంబర్ 5న కాలి నడకన బయలుదేరి డిసెంబర్ 18న బుధవారం సాయంత్రానికి షిరిడి చేరుకొని సాయి బాబాను దర్శించుకున్నారు, నాకు కష్టం వచ్చినా సంతోషం కలిగిన బాబాను దర్శించుకుంటే నాకు చాలా ఆనందంగా మనసుకు హాయిగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల రీత్యా ఎంత బిజీగా ఉన్నప్పటికి ఆధ్యాత్మిక చింతన అనేది ఉండాలి. కాలి నడకన సాగిన ఈ ప్రయాణంలో చిన్న చిన్న ఇబ్బందులు ఎదురైనా చాలా చోట్ల నన్ను చూసి సహా చేసిన వాళ్ళు ఉన్నారు ఎన్ని ఇబ్బందులు ఉన్నా బాబాను స్మరించుకుంటూ నడక సాగించాను బాబా నామస్మరణతో నాకు ఎక్కడ పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. ఈ పాద యాత్రకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ బాబా ఆశీస్సులు ఎల్లప్పుడు అందరికీ ఉంటాయి అని తెలిపారు.

# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లాకమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కు మొదటిసారి ఏర్పడిన నూతన పాలకవర్గ మొదటి సమావేశం ఈరోజు మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి అధ్యక్షతన మార్కెట్ కార్యాలయంలో నిర్వహించినారు. ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ దేశిని అయిలయ్య ఎంపీడీవో గుండె బాబు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, మార్కెట్ కార్యదర్శి రాజు, సూపర్వైజర్ యాకయ్య, డైరెక్టర్లు ఉరుసు తిరుపతి, సముద్రాల కృష్ణ, కెత్తే విజయేందర్, చకిలం దయాకర్, మిల్కూరి శ్రీనివాస్, ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, జనగాని శివకృష్ణ, యాకూబ్, నెగ్గుల లింగయ్య, పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో నూతన పాలకవర్గం ఏర్పాటులో సహకరించి పాలక వర్గ నియామకం చేయించిన రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ పలు తీర్మానాలు చేయనైనది, వ్యవసాయ మార్కెట్లో నూతన గోదాముల నిర్మాణం, పాలకవర్గ సమావేశం మందిరం, దాన్యం ఆరబోసే ఫ్లాట్ ఫారాలు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేయుటకు తీర్మానం చేయనైనది అనంతరం మార్కెట్ కమిటీ అధికారులు కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించనైనది.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## - జమ్మికుంట సిఐ వరగంటి రవి





**జమ్మికుంట జూన్ 26 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలం గంద్రపల్లె కస్తూరిబా పాఠశాలలో జమ్మికుంట సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. డ్రీమ్ను చంపే మహమ్మారి డ్రగ్(డ్రగ్స్ ఎండ్ ఆల్ డ్రీమ్స్) అని వివరించారు. తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చడం కోసమే చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తమ పిల్లలు ఉన్నతస్థాయికి వెళ్లాలని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి ఎండనక, వాననక కష్టపడే సంగతిని విద్యార్థులు అనుక్షణం గుర్తు ఉంచుకోవాలని చెప్పారు. చెడు అలవాట్లు తమ దరి చేరకుండా స్టూడెంట్స్ జాగ్రత్తపడాలన్నారు. సిగరెట్లు, మత్తు పదార్థాల వంటివి అలవాటు చేసేందుకు కొందరు ప్రయత్నిస్తారని, వాటిని అసలు తమ వద్దకు రానీయకుండా ముందుజాగ్రత్తతో విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని వెల్లడించారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే మైనర్ అయినా కఠినతరమైన శిక్షలుంటాయని, 5 ఏండ్ల వరకు జైలు శిక్షతో పాటు నాన్ బెయిలబుల్ కేసులు నమోదవుతాయాని వివరించారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను

# మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి...

- అమిత్ షా పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్19(ది క్రైమ్ న్యూస్):** దేశానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిచి వేశాయని, బిజెపి నాయకత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అమిత్ షాను కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి, అమిత్ షాపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవుడు వేరు అంబేద్కర్ వేరు అని దేవుని పూజిస్తాం అంబేద్కర్ను గౌరవిస్తామని చెప్పారు. దేవుడు అంబేద్కర్ మధ్య చిచ్చుపెట్టిన రాజ్యాంగంపై అవగాహన లేని వ్యక్తి కేంద్ర మంత్రి పదవిలో ఉండటం దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అభివర్ణించారు. పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వాఖ్యానించిన అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు, గిరిజనులు,బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అమిత్ షా అవమానపరిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని బిజెపి, ఆర్ఎస్ఎస్ యొక్క మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం రిజర్వేషన్లను సమీక్షించాలని,భారత



రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని, మొన్నటి ఎన్నికల సమయంలో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధించే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కేంద్ర హెూం మంత్రి ద అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన అమరులపై ఇలా బిజెపి ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఈ దేశంలో గొంతెత్తిన ప్రతి ఒక్కరిపై బిజెపి నేతలు అక్కసుతో మాట్లాడుతున్నారని ఇదోరకం నయా దందాకు తెరలేపారని



విమర్శించారు. ఇలాంటి నీచ వ్యాఖ్యలు దౌర్భాగ్యపు పనులు మానుకోకుంటే భవిష్యత్తులో బిజెపికి అడుగడుగున గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, నాయకులు సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య, గంట శ్రీనివాస్, కాషెట్టి శ్రీనివాస్, మెండి చంద్ర శేఖర్, కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, ముల్కల కవిత,సలీం,జ్యోతి రెడ్డి,రజితా రెడ్డి, మెరాజ్, అస్తపురం తిరుమల, మహాలక్ష్మి, శేహెన్ష, అష్రాఫ్, బషీర్ తది తరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

## - పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు డిమాండ్..

**కరీంనగర్ టౌన్, డిసెంబర్19(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై 10వరోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలిసి తన పూర్తి మద్దతును తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. జగిత్యాల, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ 10వరోజు నిరసన సమ్మె శిబిరాన్ని సందర్శించి ట్రస్మా సంఘం తరపున 33 జిల్లాల్లో సంపూర్ణ మద్దతు తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. గత ప్రభుత్వము ఇచ్చిన న్యాయమైన హామీలను వెంటనే నెరవేర్చి తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యాలు కల్పించాలని కోరారు. 12 నెలల వేతనముతో పూర్తి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. మహిళలకు 180 రోజుల తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చేలా కృషి చేయాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని,ప్రస్తుత గవర్నమెంట్ అమ్మపెట్టాదు అడుక్కొని తిననివ్వదు అన్న తీరుగా తయారైంది అని అన్నారు. ఇప్పటికైనా గవర్నమెంట్ స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను



పరిష్కరించాలని లేదంటే ప్రతి జిల్లా నుండి పాద యాత్రగా వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు జగన్ రెడ్డి, రాజు సెక్రటరీ,రవిప్రసాద్, కృష్ణారెడ్డి, వెంకటరమణ మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు సిద్దయ్య ట్రస్మా రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ రావు ,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రామ్ వేణు ఆసిఫాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు దేవభూషణం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేంద్ర చారి, కిరణ్, సురేష్, కిషన్ రావు ట్రస్మా బాధ్యులు పండుగ రమేష్ అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దళితుల భూములు తిరిగిచ్చి భూమాతను ధరణిలా కాకుండా చూడాలి

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల నిర్మాణాల కోసం తీసుకున్న అసైన్డ్ భూములను దళితులకు తిరిగిచ్చి న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభాపతిని కోరారు. మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం చొక్కారావుపల్లిలో కొంతమంది రైతులకు 1958 నుంచి సర్వే నెంబర్ లో 163 ఎకరాల పట్టా భూములు ఉండగా ధరణిలో 153 ఎకరాలను ప్రొహిబిటెట్ గా చూపించడంతో రైతులు ఆందోళన చెందుతూ, అవసరానికి భూములను విక్రయించ లేకపోతున్నారని, సమస్యపై గత ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని. ధరణి తప్పిదాలను వెంటనే సవరించి చొక్కారావుపల్లె రైతులకు న్యాయం చేసి కొత్తగా వస్తున్న భూమాతను ధరణిలా కాకుండా చూడాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.



# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం..

## - రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: వొడితల ప్రణవ్



**హుజురాబాద్ డిసెంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ...



**హుజురాబాద్ డిసెంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** అయ్యప్ప మాల ధారణలో భాగంగా హుజురాబాద్ లోని మార్కెట్ సమీపంలో జమాల్ పూర్ అనిల్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్పలు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు అయ్యప్ప 18 మెట్లకు గల విశిష్టతను భక్తులకు తెలిపారు. అయ్యప్ప మాలధారణలోని అర్ధాన్ని వివరించారు.. అనంతరం అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు సహపంక్తి భీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలను ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి ప్రారంభించారు. వీటిలో భాగంగా మహిళా ఉద్యోగులకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ, రోలింగ్ ది బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం గుర్రం శ్రీహరి, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నరసింహ రెడ్డి, నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేయాలి

### - మంథని డిఎల్ పీవో కొమ్మెర సతీష్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** ఇందిర మైండ్ల సర్వే పకడ్బందీగా చేయాలి అని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కోరారు. గురువారం రామగిరి మండలంలోని ముస్త్యాల, జల్లారం, చందనాపూర్, గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ సర్వే ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 50 లో సర్వే తగ్గకుండా చేయాలి అని సిబ్బందిని కోరారు సర్వే జరుగుతున్న క్రమంలోనే 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈనెల 30 నాటికి ఇందిరమ్మ గృహాల సర్వ పూర్తి చేయాలని ఆదేశించారు ప్రతిరోజు సర్వేను ఉదయం ఏడు గంటలకే ప్రారంభించాలని ఇట్టి సర్వేను అతి ముఖ్యమైనది అ భావించి గడువు తేదీ లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ సర్వేలో ప్రతి ఒక్కరి బయోడేటా క్షుణ్ణంగా పరిశీలించి సర్వే చేయాలని అన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.



# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ

## - పెద్దపల్లి లోని అమర్ నగర్ చౌరస్తా వద్ద జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ చౌరస్తా వద్ద 35వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

## మార్థినేని ధర్మారావు



**ధర్మపురి డిసెంబర్ 19, (ది క్రైమ్ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తామని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. ధర్మపురి పట్టణంలోని హరిత హొటల్లో గురువారం బీజేపీ పార్టీ అసెంబ్లీ స్థాయి సమావేశం అసెంబ్లీ కన్వీనర్ కొత్తపేట తాజమాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ మాజీ ఎమ్మెల్యే మార్థినేని ధర్మారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా ధర్మ పురి అసెంబ్లీ సభ్యత్వ సరళని ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా ధర్మారావు మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ 40 లక్షల సభ్యత్వలను చేరుకుందని ఈ వారంలో ఈ సంఖ్య మరింత పెరగనుందని ధర్మారావు పేర్కొన్నారు. ఈ క్రమంలో విలేకర్ల ప్రశ్నలకు సమాధానం చెప్తూ కాంగ్రెస్, పార్టీలు రెండు ఒకటే అన్నారు. అంబేద్కర్ ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టిదని ధర్మారావు తెలిపారు. సంవత్సర కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజానీకం తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తామని పత్రిక ముఖంగా ఆయన తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ కన్నం అంజన్న, బీజేపీ జిల్లా కార్యద్శి పిల్లి శ్రీనివాస్, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి మారిపెల్లి సత్యం, మాజీ ఎంపిటిసి చింతకింద అనసుర్య, ఓబీసీ మూర్చ జిల్లా కార్దర్శి ఆకుల శ్రీనివాస్, మంచే రాజేష్, బిజెవైఎం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి దివిటీ శ్రీధర్, ధర్మపురి పట్టణ అధ్యక్షులు బెజ్జరపు లవన్, ధర్మారం మండల అధ్యక్షులు గుజ్జులా వేణుగోపాల్ రెడ్డి, పెగడపెల్లి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, ఎండపెల్లి మండల అధ్యక్షులు రావు హన్మంతా రావు, ముఖ్య బాద్యులు తిర్మందస్ సత్యనారాయణ, గాజు భాస్కర్, పల్లర్ల సురేందర్, స్తంబంకాడి శ్యామ్, కుమ్మరి తిరుపతి, నరవేని మూర్తి అప్పం మల్లేష్, అన్నందస్ నవీన్, కషెట్టి హరీష్, బాకి అనిల్, శ్యామ్ రావు నాగులు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికులకు అండ ఆపద్బాంధవుడు

- బస్తీలో ఏ అవసరం ఉన్నా అందరికంటే ముందుగా వచ్చేవాడు
- గరీబ్ కా మసియా కేజేఆర్

**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్):** బొల్లారం మున్సిపల్ మల్లన్న బస్తీలో నివాసం ఉంటున్న బీహార్ కు చెందిన అరుణ్ కుమార్ గత ఐదు సంవత్సరాల క్రితం పొట్ట గడుపు కోవడం కోసం బొల్లారం చిన్న చితక పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నిన్న బాత్రూంలో అకస్మాత్తుగా పడిపోవడంతో కుటుంబీకులు ఒక ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు. అక్కడ వైద్యం కోసం సుమారుగా రూ 50,000 వేలు ఖర్చవుతుంది అనడంతో ప్రతి రోజూ డ్యూటీ కి వెళ్తే గాని పొట్ట గడవని పరిస్థితి వారిది అంత డబ్బు లేకపోవడంతో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను తుది శ్వాస విడిచాడు. మల్లన్న బస్తి వాసులు బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జరిగిన విషయం తెలియజేశారు. విషయం తెలుసుకున్న కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సంతాపం తెలియజేస్తూ అరుణ్ కుమార్ ఇంటికి వెళ్లి మూతృదేహం చూసి అతనికి ముగ్గురు సంతానం అందులో ఒకరు పది నెలలు కూడా నిండని పసికందని తెలిసి చాలా బాధపడ్డారు తన వంతుగా అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. బస్తీ వాసులు మాట్లాడుతూ పిలవంగానే వచ్చి ఆ కుటుంబానికి సాయం చేసినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆ పేద కుటుంబం దగ్గర 50,000 రూపాయలు ఉంటే అరుణ్ కుమార్ బతికేవాడు దయచేసి మీ కాలనీ వాసులందరికీ ఒక విజ్ఞప్తి ప్రతి ఒక్కరూ ఈఎస్ఐ,పిఎఫ్ ఉంటేనే కంపెనీలో పని చేయండి ఈరోజుల్లో ఎప్పుడూ ఎవరికీ ఏ వైద్య అవసరం వస్తుందో చెప్పలేదు కావున మీరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. మీలో ఎవరైనా చనిపోతే మీ కుటుంబం అనాధ అవుతుంది ఒకసారి ఆలోచించండి కుటుంబం కోసం ముందు జాగ్రత్త పడండి అని తెలియజేశారు.



# మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** రామగిరి మండలం బేగంపేట్ గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, భరోసా టీమ్, హెడ్ మాస్టర్ రాంకిషనరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ సద్వినియోగం చేసుకోండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** ప్రయాణికుల నుండి సలహాలు, సూచనల కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చేపట్టనున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్, శ్రావణ్ కుమార్ తెలిపారు.ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు, ఇంకా ఏ ఇతర అంశాలైన కూడా తెలియ జేయవచ్చునని, డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు.ఆర్టీసీ ప్రయాణికులు,ఈ సదవకాశాన్ని వినియోగించుకోవడం కోసం 7382825923పోన్ నెంబర్ ను సంప్రదించాలని డిఎం తెలిపారు.

# ఈ నెల 21న కమాన్ పూర్‌లో ఉచిత వైద్య శిభిరం..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజారులో ఈ నెల 21న పర్ఫ్యూన్ మెడికేర్ ఆసుపత్రి కరీంనగర్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు మచ్చగిరి రాము తెలిపారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఉచిత మెగా వైద్య శిభిరానికి సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2 డి ఈకో పరీక్షలు చేయబడుతుందని వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వర వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకులు మల్యాల అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ పాల్గొన్నారు.

# సహజీవనం తప్పు.. సమాజానికి వ్యతిరేకం: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ (ది క్రైమ్ న్యూస్):** సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

- విద్యార్థులలో పఠనం, గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు
- ప్రతి రోజూ పాఠశాలలో 7,8వ పీరియడ్స్‌లో రిమీడియట్ బోధన
- ప్రాథమిక విద్య బలోపేతం పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నాను. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక విద్యను మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులంతా కలిసి కృషి చేయాలని ,విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు బోధన ప్రక్రియలో కొన్ని లోటు పాట్లు గమనించడం జరిగిందని, వాటిని గుర్తించి అన్ని పాఠశాలలలో వీటిని అభివృద్ధి చేయుటకు జిల్లాలోని ఒక వెయ్యి 75 మంది ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు డిఆర్పీల ద్వారా 14 మండలాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్‌ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి

**ముత్తారం.డిసెంబర్.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం సీతంపేట గ్రామ పంచాయతీ నద్ది నాలా భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం ముత్తారం తహశీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2017లో నద్ది నాలా భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించారని దీనిపై ఆర్డీఓకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఆర్డీఓ ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని, 2022లో గ్రామ నర్సరీని అక్కడ ఏర్పాటు చేశారని, ఇంకా స్థలం మిగలడంతో స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనంకు కేటాయించారని, అయినప్పటికీ ఈ భూమిని గ్రామానికి సంబంధించిన కొంత మంది వ్యక్తులు మరలా ఆక్రమించారని తెలిపారు. దీనిపై పలుమార్లు తహశీల్దార్ కు, ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. అంతేగాకుండా పోతారం గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 59 నేషనల్ హైవేకు సంబంధించి భూమి కబ్జాకు గురైందని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిరసనలో పాక్స్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, దరియాపూర్ మాజీ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్,బిఆర్ ఎస్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, నాయకులు తిత్తుల శ్రీనివాస్, రామగళ్ల మధు, తాత బాలు, దాసరి రవి, తదితరులున్నారు.



## ఎక్లేసియా మినిస్ట్రీ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ...

**హుజురాబాద్ డిసెంబర్ 19 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎక్లేసియా మినిస్ట్రీ రెవరెండ్ డాక్టర్ డి దేవిద్రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అంతర్జాతీయ వర్తమాని బిషప్ డేనియల్ డి కళ్యాణపు హాజరై క్రీస్తును గురించి ప్రత్యేక సందేశం అందించారు. ఏసుక్రీస్తు ఒక ప్రాంతము ఒక దేశము వాడు కాదని ప్రపంచ శాంతి దూతగా పాప విముక్తి కోసం సిలువలో ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. ప్రేమ శాంతి దయ గుణాలను క్రీస్తును చూసి ప్రతి ఒక్క వ్యక్తి శాంతి మార్గంలో నడిచి దేశ శాంతి కోసం పాటుపడాలని బిషప్ డేనియల్ డి కళ్యాణపు బోధించారు. ఈ వేడుకలకు ఎక్లేసియా ఫూల్ గాస్పల్ మినిస్ట్రీ యవ్వనస్తులు, పిల్లలు పాటలతో స్కిట్లతో ప్రజలను అలరించారు. మరొక అతిథి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేయించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండాలని, శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు. బిషప్ తో కలిసి శ్రీనివాస్ పాస్టర్లు ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి కేకుతోపాటు పండ్లు అక్కడికి వచ్చిన అందరికీ పంపిణీ చేశారు. సంఘ దైవజనులు దేవిద్రాజు దయామని దంపతులు సంఘసభ్యులతో పాటు క్రైస్తవులే కాకుండా క్రైస్తవేతరులు కూడా హాజరు కాగా వీరందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాస్టర్స్ ఏసుదాసు, రెవరెండ్ డాక్టర్ పి ఆర్ నెల్సన్, ప్రేమ్ కుమార్, ఆనంద్, మార్క్, సామ్సన్ జాషువా, ఏలియా తోపాటు సుమారు 800 మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.






## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మిషన్ హై స్కూల్ విద్యార్థులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** పాలకుర్తి మండలం బసంత నగర్ ఇండియా మిషన్ పాఠశాల చెందిన 9 మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బేజ్బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కృష్ణ గౌడ్ తెలిపారు. మీరు ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి క్రీడ మైదానంలో జరిగే సీఎం క పోటీల్లో ఆడనున్నారు. ఇందులో కేసరి అక్షిత్ కే సాయి ప్రణవ్ బి అక్షయ్ ఈ శరత్ సాయి గౌడ్ సజ్జన్ యాదవ్ పి సాత్విక్ డి విక్షే నాని అంబేద్కర్ మొదలగు వారు ఎంపికై హైదరాబాద్ కు పయనమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహేంద్ర కేశవరం సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## టి యు డబ్ల్యూ జే ( ఐ జేయు) సభ్యత్వ నమోదు పూర్తి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల టి యు డబ్ల్యూ జే ( ఐ జేయు) సభ్యత్వ నమోదు గురువారం పూర్తయింది. మొత్తం ఏడుగురు ప్రెస్ క్లబ్ సభ్యుల సభ్యత్వ రుసుమును ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండ సాయి శంకర్ కు అందజేశారు. వచ్చే నెలలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ తెలిపారు. అలాగే జిల్లాలో మిగిలిపోయిన సభ్యులు వెంటనే నూతనంగా చేరేవారు 300 రూపాయలు రెన్యువల్ 250 రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరులు జబ్బార్ ఖాన్, గాదె బాలు, మల్యాల సురేష్, దండే కృష్ణ, పొన్నంనవీన్‌పటేల్,ఆరేపల్లిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:-** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు ప్రారంభించారు.వీటిలో భాగంగా మహిళలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ, రోలింగ్ బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి హరిణి, లేడీస్ క్లబ్ కమిటి సభ్యులు కోమలి, ప్రసన్న, లావణ్య, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్19(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పనిగట్టుకొని వక్రీకరించి దుర్మార్గ రాజకీయాలు చేస్తుందని, అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించని చరిత్ర కాంగ్రెస్ కే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకు వచ్చిందేవరని ప్రశ్నించారు. అంబేద్కర్ పై గౌరవం లేకుండా ఆయనను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు పనికిమాలిన రాజకీయాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేసి, ప్రజల ను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి నీచ రాజకీయాలు చేసిందన్నారు. నేడు మళ్లీ అదే విధంగా పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ట రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుట్రలు, పనికిమాలిన రాజకీయాలు, దేశ ప్రజలందరికీ అర్థమవు తున్నాయని, వారి ఆందోళన , నిరసన కార్యక్రమాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్ కు భారతరత్న వచ్చిందన్నారు. బిజెపి సహకారంతో అంబేద్కర్ రాజ్యసభలో అడుగుపెట్టారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ను గౌరవిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు వాసాల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు , గుంజేటి శివ, కొత్తపల్లి కౌన్సిలర్ శేకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, ఓ బి సి మోర్చ నాయకులు అడిచెర్ల రాజు,బీజేపీ మండల అధ్యక్షులు సంతోష్, రతన్, శేకర్, ఆవుదుర్తి శ్రీనివాస్, తనుకు సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 19:** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును విజయ వంతంచేయాలని తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశంలు కొరారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమంలో చలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో కళావిభాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల పిలుపునిచ్చారు. తదనంతరం నూనె రాజేశం మాట్లాడుతూ మొన్న అడగకముందే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది కవులకు 9 కోట్ల రూపాయలు అలాగే ఒక్కొక్కరికి సిటీని అడిగి ఒడ్డులో 300 గజాల స్థలం ఇచ్చి సత్కరించారు. గత ఆరు సంవత్సరాల నుండి ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు చేసుకొని ఆరు సంవత్సరాల నుంచి పోరాడిన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన 20050 గజాల స్థలము అమరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పెన్షన్ ఇంతవరకు ఇవ్వడం లేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం లేదు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని సంక్షేమ ఫలాలలో 20%వాటా కేటాయించాలని స్వతంత్ర సమర యోధులకు ఇస్తున్నట్లు పెన్షన్ ఇవ్వాలని బస్సుల్లో రైల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని నామినేషన్ పదవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరారు.తెలంగాణ ఉద్యమ కారుల ఉద్యమ కళా కారుల ఆత్మ గౌరవ సదస్సు ఈనెల 21రోజునా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గుంటల వరకు జరుగుతుంది. కావున తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ కాళాకారులంత పెద్ద ఎత్తున తరలి వచ్చి తెలంగాణ ఉద్యమకళకారుల సభను విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరిపించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు ప్రెస్ అండ్ మిడియాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమ కారుల న్యాయమైన కోరికను నెరవేర్చె వరకు దశలు వారిగా పోరాటాలు ఉంటాయన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును విజయ వంతంచేయాలని తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశంలు కొరార. సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుల పోరం ఉత్తర తెలంగాణ కో కన్వీనర్ బత్తుల శంకర్, కళాధర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు దెబ్బట చంద్రకళా, ఎం భాస్కర్, కార్యదర్శి గట్టయ్య, సహాయ కార్యదర్శి నాగుల క్రిష్ణ, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, లలిత, ఠాగూర్, జ్యోతి, ఠాగూర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు.. శాసనమండలిలో గందరగోళం

**బెల్గావి:** కర్నాటక మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్‌పై .. బీజేపీ ఎమ్మెల్సీ సీటీ రవి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కర్నాటక సువర్ణ విధాన సౌధలో గందరగోళం ఏర్పడింది. మంత్రి హెబ్బాల్కర్ మద్దతుదారులు .. శాసనమండలిలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. సీటీ రవిపై అటాక్ చేసేందుకు యత్నించారు. మంత్రి మద్దతుదారుల్ని భద్రతా సిబ్బంది అడ్డుకున్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన చేపట్టేందుకు పర్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే బీకే హరిప్రసాద్ మండలి చైర్మెన్‌ను కోరారు. ఆ సమయంలో బీజేపీ, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. మండలి చైర్మెన్ బసవరాజ్ హొరట్టి సభను వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా రెండు పార్టీలకు చెందిన ఎమ్మెల్సీలు ఆందోళన నిర్వహించారు. మంత్రి హెబ్బాల్కర్, సీటీ రవి మధ్య మాటల యుద్ధం సాగింది. రవి తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు మంత్రి ఆరోపించారు. చైర్మెన్ వద్ద ఆమె తన ఫిర్యాదు నమోదు చేశారు. అయితే ఆ ఆరోపణలను సీటీ రవి ఖండించారు. ఎటువంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయలేదన్నారు. సీటీ రవి క్రిమినల్ చర్యకు పాల్పడినట్లు సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.



# రాహుల్ గాంధీపై ఎన్డీఏ.. బీజేపీపై కాంగ్రెస్ ఎంపీల ఫిర్యాదు



**న్యూఢిల్లీ:(ది క్రైమ్ న్యూస్):** పార్లమెంట్ ఆవరణలో ఇవాళ జరిగిన ఘటన పట్ల ఎన్డీఏ ఎంపీలు.. పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనురాగ్ ఠాకూర్, బాన్సురి స్వరాజ్‌తో పాటు మరో ఎంపీ.. పోలీసు స్టేషన్‌కు వెళ్లి రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా ఫిర్యాదు నమోదు చేశారు. రాహుల్ గాంధీ భౌతిక దాడి జరిపారని, రెచ్చగొట్టినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఠాకూర్, స్వరాజ్‌తో పాటు టీడీపీ ఎంపీ కూడా వెళ్లారు. భౌతిక దాడి ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై ఫిర్యాదు ఇచ్చినట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. పార్లమెంట్ మకర ద్వారం వద్ద ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఇవాళ ఘర్షణకు దిగారు. పార్లమెంట్ లోపలికి వెళ్తున్న ఇండియా కూటమి నేతలకు అడ్డుగా బీజేపీ ఎంపీలు నిలబడ్డారు. ఆ సమయంలో తోపులాట జరిగింది. అయితే అక్కడ ఉన్న ఎంపీ ప్రతాప్ సారంగీ గాయపడ్డారు. రాహుల్ గాంధీ నెట్టివేయడం వల్లే తాను కిందపడిపోయినట్లు సారంగీ వెల్లడించారు. కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌లు కూడా గాయపడ్డారు. సారంగీ, రాజ్‌పుత్ ఆరోగ్యం గురించి ప్రధాని మోదీ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. ఘటనపై దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీలు కూడా బీజేపీపై ఫిర్యాదు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు అందజేశారు. దీంట్లో ఆ పార్టీ మహిళా ఎంపీలు కూడా ఉన్నారు.

# మధుమేహం ఉన్నవారికి ఏ పిండి రొట్టె షుగర్ లెవల్స్ పెంచదు!



బ్రెడ్, పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలు చాలా మందికి ఇష్టం. అయితే అవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. బ్రెడ్ నుండి పాస్తా వరకు ఈ రకమైన ఆహారాలు పిండితో తయారు అవుతాయి. అయితే పిండి శరీరానికి ప్రమాదం కలిగించేది. పిండితో చేసిన ఆహారాన్ని తినడం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. ఇది టైప్-2 మధుమేహం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిండితో చేసిన బ్రెడ్‌కు కూడా దూరంగా ఉండాలి. డయాబెటిస్‌లో పిండితో చేసిన ఆహారాలు అస్సలు పని చేయవు. మీరు పిండికి బదులుగా రొట్టె చేయడానికి ఎలాంటి పిండిని ఉపయోగిస్తారు? మీరు గోధుమ పిండి లేదా సాదా పిండి బ్రెడ్ తినవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇంకా ఎలాంటి పిండిని తినవచ్చో తెలుసుకుందాం. రాగుల పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయంతో బాధపడేవారు రాగుల పిండిని ఉపయోగించవచ్చు. గ్యాస్, అజీర్ణ సమస్యల నుండి విముక్తి పొందడానికి జొన్న పిండిని ఉపయోగించండి. మీరు గ్లూటెన్ రహిత ఆహారం కోసం చూస్తున్నట్లయితే, మీరు జొన్న పిండితో చేసిన రొట్టెని ప్రయత్నించవచ్చు. ఇది గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఓట్స్‌తో చేసిన పిండిని తినవచ్చు. ఈ మిల్లెట్ లాంటి తృణధాన్యాల పిండితో చేసిన రొట్టెలు పిండి ఆధారిత ఆహారాల కంటే చాలా ఆరోగ్యకరమైనవి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. గరం పిండి, జొన్నలు, రాగుల పిండి వంటివి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. మీరు కొబ్బరి పిండిని కూడా ఉపయోగించవచ్చు. డయాబెటిక్ రోగులకు కొబ్బరి పిండి మేలు చేస్తుంది. కొబ్బరి పిండితో కుకీలు, లడ్డూలు, రొట్టెలు చేస్తే మంచిది. బాదం పిండిని ఇతర పిండి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. బాదం పిండిలో అధిక ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మీరు కేకులు, మఫిన్లు చేయడానికి బాదం పిండిని ఉపయోగించవచ్చు. ఈ పిండితో చేసిన ఆహారాన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. (ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. వీటిని అనుసరించే ముందు నిపుణులను సంప్రదించండి.

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..



ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

## జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి



శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్నారా.. ? రోజు ఇలాంటివి తీసుకుంటే మేలు జరుగుతుంది..!

ఈ రోజుల్లో, థైరాయిడ్ సమస్యలు మహిళల్లో చాలా సాధారణం అవుతున్నాయి. ఇది తీవ్రమైన జీవనశైలి వ్యాధి, ఇది చాలా కాలంగా సరైన ఆహారం మరియు నిశ్చల జీవనశైలిని అనుసరించడం వల్ల మహిళల్లో కనిపిస్తుంది. నిజానికి, థైరాయిడ్ అనేది మన మెడపై ఉన్న ఒక చిన్న గ్రంథి, దీని ఆకారం సీతాకోకచిలుకలా ఉంటుంది. కొన్ని ముఖ్యమైన హార్మోన్ల ఉత్పత్తిలో ఈ గ్రంథి చాలా కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంధి సరిగ్గా పని చేయనప్పుడు, అది తగినంత హార్మోన్లను విడుదల చేయదు. దీని వలన జీవక్రియ మందగిస్తుంది. లేదా వేగవంతం అవుతుంది. శరీరంలోని ఇతర హార్మోన్ల ఉత్పత్తిలో జీవక్రియ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ పనితీరు సరిగా లేకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. దీని కారణంగా మహిళలు క్రమం తప్పకుండా పీరియడ్స్, తీవ్రమైన నొప్పి, తిమ్మిరి, వంధ్యత్వం, అనేక ఇతర తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఒక మంచి విషయం ఏమిటంటే ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులతో మీరు థైరాయిడ్ పనితీరును మెరుగుపరచవచ్చు. థైరాయిడ్‌తో బాధపడే స్త్రీలు వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.



థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని ఆహారాలను ఇక్కడ తెలుసుకుందాం.. మజ్జిగ తాగితే మంచిది.. మాంసకృత్తులు, కాల్షియం, విటమిన్ బి, అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న మజ్జిగ ప్రేగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన ప్రోబయోటిక్. ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. అనేక సమస్యలను దూరం చేస్తుంది. బీట్‌రూట్, క్యారెట్ జ్యూస్ తాగండి.. ఈ జ్యూస్‌లో విటమిన్ ఎ, బి, సి, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు లైకోపీన్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల థైరాయిడ్ గ్రంధికి అవసరమైన పోషణ అందుతుంది. దాని పనితీరు మెరుగుపడుతుంది. ఆకుపచ్చ కూరగాయల జ్యూస్.. ఆకుకూరల రసంలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో చాలా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని రక్తహీనత తొలగిపోయి రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా, అవి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో, లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మూలికల టీ.. మిల్క్ టీకి బదులుగా, చమోమిలే టీ, గ్రీన్ టీ, అల్లం టీ, ఫెన్నెల్, జీలకర్ర, ఆకుకూరల వంటి కొన్ని హెర్బల్ టీలు తాగడం థైరాయిడ్ మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను కూడా అందిస్తుంది. పసుపు పాలు.. ఇది ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన, చాలా ప్రయోజనకరమైన పానీయం. ఇది ప్రతిరోజూ పసుపు తాగాలని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న ఈ పానీయం థైరాయిడ్ గ్రంథి వాపును తగ్గిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత మెరుగుపడుతుంది.

## గుట్టగా మారిన పొట్టకు చూమంత్రం.. సరిగ్గా ఆ సమయంలో తాగారంటే వెన్నలా కరగాల్సిందే..



యాపిల్ సైడర్ వెనిగర్‌లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. మీరు దీన్ని నీటిలో కలిపి ప్రతిరోజూ తాగితే, బరువు తగ్గడంతోపాటు అనేక తీవ్రమైన వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కొంచెం గోరు వెచ్చని నీటిలో ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలు, ఎప్పుడు తాగితే మంచిది అనే విషయాలను ఇప్పుడు తెలుసుకోండి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాపిల్ వెనిగర్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రమాదకరమైన బ్యాక్టీరియా నుంచి శరీరాన్ని దూరంగా ఉంచుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది: రీసెర్చ్‌గేట్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. యాపిల్ సైడర్ వెనిగర్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ గ్లైసెమిక్ ఎఫెక్ట్, యాంటీ డయాబెటిక్ లక్షణాలు దీనికి కారణం.. జీర్ణక్రియ సమస్యల నుంచి ఉపశమనం: యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సులభం అవుతుంది. ఇది అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యల నుంచి కూడా ఉపశమనం అందిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది: ఆపిల్ సైడర్ వెనిగర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా మేలు చేస్తుంది: యాపిల్ వెనిగర్ ఊబకాయాన్ని తగ్గించడంలో ప్రయోజనకరంగా పరిగణిస్తారు. హార్వర్డ్ హెల్త్ ప్రకారం, 2009లో 175 మందిపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, 3 వారాల పాటు 1-2 టీస్పూన్ల వెనిగర్‌ను తీసుకునే వ్యక్తులు 2-4 పౌండ్ల బరువును తగ్గారని కనుగొన్నారు. ఈ సమయంలో తీసుకోవడం వల్ల వేలు జరుగుతుంది.. 1-2 టీస్పూన్ల యాపిల్ వెనిగర్‌ను నీటిలో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తాగడం చాలా ప్రయోజనకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

# అడపాదడపా ఉపవాసం చేస్తున్నారా.? అనారోగ్యాన్ని కొనితెచ్చుకున్నట్టే.. ఇదిగో క్లారిటీ..

ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్(అడపాదడపా ఉపవాసం) వల్ల గుండె జబ్బులు వస్తాయని, స్ట్రోక్ వస్తుందని గత నాలుగైదు రోజులుగా ఎన్నో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మనం ఆహారాన్ని తీసుకున్న వెంటనే నోట్లో నుంచే జీర్ణక్రియ అనేది ప్రారంభమవుతుంది. లాలాజలంలో టయలిన్ అనే ఎన్‌జైమ్ ఉంటుంది. మన జీర్ణాశయంలో 4 గంటల పాటు ఉండి అక్కడ జీర్ణాశయంలో ఉండే హైడ్రోక్లోరిక్ యాసిడ్.. కాలేయం నుంచి వచ్చే కాలేయ రసాలు బైల్ యాసిడ్స్, క్లోమం నుంచి వచ్చే ఎన్‌జైమ్‌లు అన్ని కూడా ఈ ఆహారంతో కలుస్తాయి. ఈ ప్రాసెస్ అంతా జరగడానికి జీర్ణాశయం నుంచి మన ఆహారం బయటకు వెళ్లడానికి 6 గంటల సమయం పడుతుంది. జీర్ణాశయం నుంచి ఆహారం కిందకు వెళ్తేనే మరలా మనకు ఆకలి వేసినట్టు అనిపిస్తుంది. కానీ అక్కడే మనం పప్పులో కాలేస్తాం. అసలైన జీర్ణ వ్యవస్థ.. అసలైన ఆహారం జీర్ణం కావడం 6 గంటల తర్వాతే ప్రారంభమవుతుంది. దీనిని ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అని అంటారు. ఈ ఆహారం జీర్ణకోశం నుంచి కిందకు వెళ్లిన తర్వాత దాదాపు 3 మీటర్ల పొడుగున ఉండే చిన్న ప్రేగుల ద్వారా వెళ్తూ ఉంటుంది. అప్పుడు మన ఆహారంలో ఉన్న పదార్థాల్ని గ్లూకోజ్ గానూ ప్రోటీన్ లాగానే విభజించి వాటిని చిన్న ప్రేగులలో ఉన్న విల్లై ద్వారా అబ్సార్బ్ చేసుకొని అవి మరలా బ్లడ్‌లో కలిసి లివర్‌కు వెళ్లి కొంత స్టోర్ అయ్యి మనకు శక్తిని ప్రసాదిస్తాయి. తరువాత మిగిలిన వ్యర్థ పదార్థాలు పెద్ద ప్రేగులోకి వెళ్లి వీలైనంత నీటిని పీల్చుకొని విసర్జన జరుగుతుంది. ఇలా జీర్ణం కావడానికి మొత్తం 24 గంటల సమయం పడుతుంది. మన శరీరానికి కావలసిన శక్తిని ప్రసాదించేది ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అనే 16 గంటల సమయమే.. మనం చాలామంది జీర్ణకోశంలో ఆహారం ఉంటేనే మనకి శక్తి వస్తుంది అని అనుకుంటాం అది తప్పు. మరి ఈ మధ్య కాలంలో ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేస్తే హార్ట్ స్ట్రోక్స్ వస్తాయంటూ వైరల్‌గా మారింది. దీన్ని వైద్యులు కొట్టిపారేశారు. చైనాలో ఓ 200 మందికి ఫోన్ చేసి ప్రశ్నలడిగి, అవే ప్రశ్నలు అమెరికాలో ఉండే 200 మందికి అడిగి ఇక గుండె జబ్బులు వస్తాయి అంటున్నారని.. కానీ వాస్తవానికి దీనికి ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు జతపరచలేదని.. ఇది ఒక బేసిక్ స్టడీ మాత్రమే కానీ దీనికి ఎటువంటి ప్రామాణికత లేదంటున్నారు. బాగా గమనించినట్లయితే చాలా జంతువులు, పక్షులు అన్నీ కూడా ఒక పూటనే తింటాయని.. మనుషుల మాదిరి చాలాసార్లు తినవంటున్నారు. తక్కువసార్లు తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు కొంచెం గ్యాప్ ఇవ్వడం వల్ల పేగులలో ఆహారం బాగా జీర్ణమయ్యి ఇంకా బాగా శరీరంలోకి అబ్సార్బ్ అవుతుంది అంటున్నారు. అందుకే ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ అనేది నిజంగా ఫాస్టింగ్ కాదని మామూలుగా చేయాల్సిన పనే అంటున్నారు. అది కాకపోతే మనం ఎక్కువసార్లు తినడం అలవాటు చేసుకున్నాం. శరీర నిర్మాణంలో జీర్ణాశయం అనేది ఒక స్టోరేజ్ పాయింట్. పాత కాలంలో ఆహారం సదా దొరకదు. కాబట్టి మనకు జీర్ణాశయం అనేది పరిణామ క్రమంలో డెవలప్ అయింది. అనగా మనం ఆహారాన్ని ఒకేసారి తీసుకొని దానిని నిదానంగా కిందికి పంపిస్తూ జీర్ణం జరగడానికి అలవాటు పడిపోయాం. కానీ ఈ మారిన నవీన యుగంలో ఆహారాన్ని బయట స్టోరేజ్ చేసే పరిస్థితి వచ్చింది. కాబట్టి మనకు ఎప్పుడు పడితే అప్పుడు ఆహారం దొరుకుతుంది. అందుకని ఎక్కువసార్లు మనం తినాల్సిన అవసరం లేదంటున్నారు. మనం ఎంత తినాలి అని అనుకుంటే.. అంతా మనకు కావలసిన, మనకు నచ్చిన పదార్థం ఒక పూట తిన్నా గాని 24 గంటలకు సరిపోతుందని అంటున్నారు.



## మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

## నోరూరించే పిజ్జా..! ఒక్క ముక్క మీ జీవితాన్ని ఏం చేస్తుందో తెలుసా..?




ప్రస్తుతం అత్యంత ప్రజాదరణ పొందిన జంక్ ఫుడ్స్‌లో పిజ్జా ఒకటి. పిజ్జాని చాలా మంది తరచూ తింటూ ఉంటారు. కానీ అది జంక్ ఫుడ్. టేస్ట్‌కి చాలా మంచిది. కానీ ఆరోగ్యం కోసం కాదు. పిజ్జాతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. పిజ్జా అతిగా తినడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తే మొదటికే మోసం వస్తుందని హెచ్చరిస్తున్నారు. పిజ్జాలో సోడియం స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. మీరు ప్రతిరోజూ అలాంటి పిజ్జా తింటే, అది అధిక రక్తపోటుకు దారితీస్తుంది. మీరు ఒకేసారి మొత్తం పిజ్జా తింటే, మీరు మీ రోజువారీ సోడియం తీసుకోవడం అధికంగా చేస్తున్నారని అర్థం. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె సమస్యలను కలిగిస్తుంది. పిజ్జా తినడం వల్ల వచ్చే మరో ప్రమాదకరమైన వ్యాధి గుండెపోటు. మాంసాలతో తయారు చేసిన పిజ్జా తింటే, అది ఊబకాయం, కొన్ని క్యాన్సర్, గుండె సమస్యలను కలిగిస్తుంది. ఈ ప్రాసెస్ చేసిన మాంసాలను ఎక్కువగా తినడం గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తరచుగా పిజ్జా తినడం వల్ల వచ్చే సమస్యలలో మధుమేహం ఒకటి. పిజ్జా తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగి క్రమంగా డయాబెటిస్‌గా మారుతుంది. పిజ్జా వంటి అధిక కొవ్వు ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం వల్ల కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దానికి తోడు బరువు విపరీతంగా పెరిగిపోతుంది. దీంతో ఇతర సమస్యలు కూడా పెరుగుతున్నాయి. పిజ్జాతో ముందుగా వచ్చే అతి పెద్ద సమస్య మలబద్ధకం..! పిజ్జా కోసం వాడే మైదా సరిగా జీర్ణం కాదు. ఒక స్లైస్? చీజ్? పిజ్జాలో 400 కెలరీలు ఉంటాయి. ఒక్క స్లైస్‌తో ఆపలేము కదా! ఫలితంగా.. వేగంగా బరువు పెరిగిపోతారు. రిఫైన్డ్ ఫ్లోర్‌తో తయారు చేయడంతో పిజ్జా చాలా హెవీగా ఉంటుంది. ఏ పని చేయలేకపోతాము. అయితే.. పిజ్జాని అప్పుడప్పుడు తినడంలో తప్పు లేదు.కానీ దానిని ఎక్కువగా తినడమే సమస్య! అప్పుడప్పుడు క్వాంటిటీ తగ్గించి తినండి.

## బేబీ కార్న్ తింటే ఇన్ని లాభాలా..? తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..

బేబీ కార్న్ రుచికరమైన, పోషకమైన ఆహారం. ఇది పూర్తిగా ఆకులతో చుట్టబడినందున పురుగుమందుల ప్రభావాల ఉండదు. బేబీ కార్న్‌లో భాస్వరం పుష్కలంగా లభిస్తుంది. అంతే కాకుండా కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, విటమిన్లు కూడా ఇందులో లభిస్తాయి. కొలెస్ట్రాల్ లేకుండా, ఫైబర్ పుష్కలంగా ఉండటం వలన ఇది తక్కువ కేలరీల ఆహారం. ఇది గుండె రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బేబీ కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి అవసరమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని సరైన రీతిలో నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. బేబీ కార్న్‌లోని పొటాషియం మరియు ఫైబర్ కలయిక రక్తపోటును నియంత్రించడంలో, హృదయ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. బేబీ కార్న్ అనేది యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్. ఇది రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన బూస్ట్‌ని ఇవ్వడం ద్వారా అనారోగ్యం నుండి శరీరం రక్షణకు మద్దతు ఇస్తుంది. బేబీ కార్న్ మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాల యొక్క గొప్ప మూలం. బేబీ కార్న్ డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సమస్యలతో బాధపడేవారికి బేబీ కార్న్ దివ్యౌషధం. బేబీ కార్న్‌లోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియలో సహాయపడుతుంది. సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. మీరు స్థూలకాయం సమస్యతో సతమతమవుతున్నట్లయితే బేబీ కార్న్ తప్పనిసరిగా తినాలి. బేబీ కార్న్ చర్మానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. నిజానికి, విటమిన్ సి బేబీ కార్న్‌లో పుష్కలంగా లభిస్తుంది. ఇది కాకుండా, బేబీ కార్న్‌లో ఉండే పోషకాలు చర్మ కణాలను పునరుజ్జీవింపజేస్తాయి. మీ చర్మం మృదువుగా కనిపిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గాలంటే బేబీ కార్న్ తినాలి. నిజానికి, బేబీ కార్న్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది.



## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి




నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇదిచెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి.అలాగే తగినంత నీళ్లు త్రాగాలి.దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# వ్యాపారం

## మీరు ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా.? అయితే మీకో బ్యాడ్ న్యూస్..




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హెూల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షియ మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175ం జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ. 250ం జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది. ఇక్కడ జీఎస్టీ ప్రతి దాంట్లో 18 శాతంగా ఉంటుంది. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయంతో యూజర్లపై భారం పడనుంది.

## హీరో ఈవీ స్కూటర్‌పై షాకింగ్ ఆఫర్లు.. ఏకంగా రూ.27 వేల తగ్గింపు



భారతదేశంలో ఈవీ వాహన మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతుంది. అన్ని కంపెనీలు సరికొత్త ఆఫర్లను అందిస్తూ ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక ముగింపు నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. తాజాగా హీరో మోటోకార్ప్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ బ్రాండ్ విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై కంపెనీ ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ముఖ్యంగా మార్చి 31లోపు విడా ఈవీ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ.27 వేల భారీ తగ్గింపును అందిస్తుంది. అయితే అధునాతన ఫీచర్లతో వచ్చే ఈవీ స్కూటర్‌పై ఆఫర్లను ఎలా పొందాలో? తెలుసుకుందాం. మార్చి నెలలో తమ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులు ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ క్రమంలో విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై హీరో ఎలక్ట్రిక్ కూడా డిస్కౌంట్లను అందిస్తోంది. మార్చి 2024లో విడా వీ1 లైనప్‌లో రూ. 27 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కంపెనీ అందిస్తోంది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్యాకేజీ వాలిడిటీ ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ స్కూటర్ మార్చి 31, 2024 లోపు కొనుగోలు చేసినట్లయితే ఐదు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని, రెండు వేల కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లకు యాక్సెస్, ఉచిత సేవ, 24ఐ7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తుంది. యాప్‌లో కనెక్టివిటీ, సేఫ్టీ ఫీచర్‌లను ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. హీరో కంపెనీకు సంబంధించిన విడా ఎలక్ట్రిక్ స్కూటర్ క్రూయిజ్ కంట్రోల్, బూస్ట్ మోడ్, టూ-వే థొరెటల్, కీ-లెస్ యాక్సెస్, ఏడు అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ వంటి అనేక ఫీచర్లతో అందిస్తున్నారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం ఈ స్కూటర్‌ను పూర్తి ఛార్జ్ తర్వాత 110 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్ల వరకు ఉంటుంది. విడా వీ1 ప్లస్ వేరియంట్‌ను హీరో మోటోకార్ప్ నుండి రూ. 97800 ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అలాగే విడా వి1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.26 లక్షలుగా ఉంది.

## న్యూ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఆకట్టుకోనున్న వన్‌ప్లస్ 13

వన్‌ప్లస్ 12కు కొనసాగింపుగా రానున్న వన్‌ప్లస్ 13 స్పెసిఫికేషన్స్ ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఫ్రెష్ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఈ డివైజ్ కస్టమర్ల ముందుకు రానుందని చెబుతున్నారు. లీకైన వివరాల ప్రకారం కెమెరా మాడ్యూల్‌లో మార్పులతో పాటు డిజైన్‌లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. రానున్న వన్‌ప్లస్ 13 రీవ్యాంప్డ్ కెమెరా మాడ్యల్ డిజైన్ కలిగిఉంటుందని వన్‌ప్లస్ క్లబ్ పోస్ట్ వెల్లడించింది. వన్‌ప్లస్ 12 సిరీస్‌లో కనిపించే డిజైన్‌కు భిన్నంగా వన్‌ప్లస్ 13 రీడిజైన్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. ఒప్పో సబ్సిడరీ వన్‌ప్లస్ లేటెస్ట్ డివైజ్‌లో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 6ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 50 ఎంపీ పెరిస్కోర్ కెమెరాలు వంటి ఫీచర్లను కలిగిఉంటుందని డిజిటల్ చాట్ స్టేషన్ అంచనా వేసింది. వీటికి తోడు వన్‌ప్లస్ 13 క్వాల్‌కాం నెక్ట్స్ జెన్ చిప్ స్నాప్‌డ్రాగన్ 8జెన్ 4చిప్‌సెట్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. ఇక వన్‌ప్లస్ 13 2కే స్క్రీన్, అల్ట్రాసోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌ను కలిగిఉంటుందని అంచనా.



## ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడితో పాటు నష్టాలెన్నో..!

# సీనియర్ సిటిజన్లకు ఈ జాగ్రత్తలు మస్ట్

భారతదేశంలో చాలా మంది కష్టపడి సంపాదించిన సొమ్మును నమ్మకమైన రాబడి కోసం ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీలను మన సొమ్ముకు ఎంత భద్రతనిస్తాయో? అంతేస్థాయిలో నష్టాలు తీసుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం తరచుగా ఎఫ్‌డీలపై ఆధారపడే సీనియర్ సిటిజన్లకు ఇది ఒక ప్రత్యేక సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల పెట్టుబడితో వచ్చే రిస్క్‌ల గురించి వివరాలను తెలుసుకుందాం. ఎఫ్‌డీల మన సొమ్ముకు మంచి భద్రతను అందిస్తున్నా వాటి రాబడులు ద్రవ్యోల్బణం ద్వారా గణనీయంగా తగ్గుతాయి. ఉదాహరణకు ఎవరైనా ఆరు శాతం వార్షిక



వడ్డీ రేటుతో ఎఫ్‌డీలో రూ.1 కోటి పెట్టుబడి పెడితే వార్షిక ద్రవ్యోల్బణం రేటు ఐదు శాతంగా నిర్ణయించిన తర్వాత పెట్టుబడికి సంబంధించిన వాస్తవ విలువ కాలక్రమేణా గణనీయంగా తగ్గిపోతుంది. 20వ సంవత్సరం నాటికి ద్రవ్యోల్బణం ఎఫ్‌డీ రిటర్న్ నుంచి దాదాపు రూ. 2 కోట్లను నష్టం చేకూరుస్తుంది. దీర్ఘకాలిక పొదుపుల పై ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సీనియర్ సిటిజన్లు, ప్రత్యేకించి స్థిర ఆదాయ వనరులపై ఆధారపడే వారు పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు గురవుతారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి నిపుణులు తమ పెట్టుబడి పోర్ట్ఫోలియోను ఎఫ్‌లకు మించి వైవిధ్యపరచాలని సీనియర్లకు సలహా ఇస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్‌లు, బంగారం, బాండ్లు వంటి ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. ఇవి దీర్ఘకాలికంగా ఎఫ్‌డీలతో పోల్చితే చారిత్రాత్మకంగా మెరుగైన రాబడిని అందిస్తాయని పేర్కొంటున్నారు. సీనియర్లు మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఉపసంహరణ ప్రణాళికలు ఎంచుకోమని సలహా ఇస్తున్నారు. ఇవి ఎఫ్‌డీల కంటే మెరుగైన పోస్ట్-టాక్స్ రిటర్న్‌ను అందించేటప్పుడు స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని అందిస్తాయని చెబుతున్నారు. ఇండెక్స్ బాండ్ల వంటి ద్రవ్యోల్బణం రక్షిత సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం వల్ల కూడా మంచి ఆదాయాన్ని పొందవచ్చని చెబుతున్నారు. వృద్ధులకు ఆర్థిక పరిస్థితుల గురించి తెలియజేయడంతో అనుభవజ్ఞులైన ఆర్థిక నిపుణుల సహాయంతో వారి పెట్టుబడి పోర్ట్ ఫోలియోను క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. వైవిధ్యభరితమైన విధానాన్ని అవలంబించడంతో వారి పొదుపుపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సీనియర్లు పదవీ విరమణలో వారి ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చని వివరిస్తున్నారు.

# ఆటోమొబైల్ రంగంలో విప్లవం.. సముద్రపు నీటితో నడిచే కారు ఆవిష్కరణ

పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా సరికొత్త ఆవిష్కరణలు అందరినీ అబ్బురపరుస్తున్నాయి. సాధారణంగా కారు అంటే ఇందనం లేదా ఇటీవల కాలంలో విద్యుత్ శక్తితో నడుస్తాయి. అయితే సముద్రపు నీటితో నడిచే కారును ఇటీవల ఓ కంపెనీ అభివృద్ధి చేసింది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ పేరుతో సముద్రపు నీటితో నడిచే మొట్టమొదటి కారును జర్మన్ కంపెనీ క్వాంట్ అభివృద్ధి చేసింది. ఈ కారు కేవలం ఉప్పునీటితో ఇంధనంగా పనిచేసే ఎలక్ట్రోలైట్ ఫ్లో సెల్ పవర్ సిస్టమ్‌పై నడుస్తుంది. ఈ కారు నడిచేది విద్యుత్ శక్తితో అయినా ఆ విద్యుత్‌ను సముద్రుప నీటితో పొందవచ్చు. ఈ సాంకేతికత ఎలక్ట్రిక్ వాహనాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కారు గురించి వివరాలను తెలుసుకుందాం. ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఇంధన సెల్ కార్లు ఇటీవలి కాలంలో ప్రజాదరణ పొందాయి. అయితే ఆయా కార్ల బ్యాటరీలను రీఛార్జ్ చేయడంతో పాటు హైడ్రోజన్ ట్యాంకులకు ఇంధనం నింపడం పెద్ద సమస్యగా మారుతుంది. ఈ నేపథ్యంలో క్వాంట్ కంపెనీ తీసుకొచ్చిన తాజా ఆవిష్కరణతో ఆ సమస్యలకు చెక్ పడనుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ సముద్రపు నీటి శక్తిని వినియోగించే ప్రత్యేకమైన పవర్‌ట్రెయిన్‌ని ఉపయోగించి పనిచే స్తుంది. ఇది విద్యుత్ విశ్లేషణ అనే ప్రక్రియ ద్వారా సముద్రపు నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విభజించే విద్యుత్ విశ్లేషణ రియాక్టర్‌ను ఉపయోగించుకుంటుంది . ఉత్పత్తి చేసిన హైడ్రోజన్ కారు ఇంధన కణాలలోకి అందించబడుతుంది. అయితే ఆక్సిజన్ వాతావరణంలోకి విడుదల అవుతుంది. ఇంధన కణాల లోపల హైడ్రోజన్ గాలి నుండి ఆక్సిజన్‌తో కలిసి విద్యుత్ ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ విద్యుత్తు కారుకు సంబంధించిన ఎలక్ట్రిక్ మోటార్లతో పాటు అన్ని ఇతర విద్యుత్ వ్యవస్థలకు శక్తినివ్వడానికి ఉపయోగిం చబడుతుంది. క్వాంట్- ఈ స్పోర్ట్‌లిమౌసిన్ ఒక ఎలక్ట్రిక్ వాహనం. అయితే ఇది రీఛార్జ్ చేయడానికి ఎలక్ట్రిక్ గ్రిడ్‌లోకి ప్లగ్ చేయాల్సిన అవసరం సముద్రపు నీటిని ఇంధన వనరుగా ఉపయోగించి డిమాండ్‌పై దాని సొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చాలా ఇతర ఎలక్ట్రిక్ వాహనాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ శ్రేణి, రీఫ్యూయలింగ్ సామర్థ్యాలను అందిస్తుంది. పవర్‌ట్రెయిన్ పూర్తిగా ఉద్గార రహితంగా




వస్తుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ నానోఫ్లోసెల్ హెూల్డింగ్స్ ద్వారా రిలీజ్ చేసింది. లీచ్‌టెన్‌స్టెయిన్‌లో ఉన్న ఒక పరిశోధన, అభివృద్ధి సంస్థ. ఈ కంపెనీ ఫ్లో సెల్ బ్యాటరీ, డ్రైవ్ టెక్నాలజీపై దృష్టి పెడుతుంది . నానోఫ్లోసెల్ ఉప్పునీటితో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపొందించే లక్ష్యంతో 2014లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌ని అభివృద్ధి చేయడం ప్రారంభించింది. 2014లో మొదటి డ్రైవ్ చేసే ప్రోటోటైప్‌ను ఆవిష్కరించడానికి ముందు కంపెనీ ఫ్లో సెల్ టెక్నాలజీని పరిశోధించడం, పరీక్షించడం కోసం చాలా సంవత్సరాలు గడిపింది. విస్తృతమైన పరీక్ష, శుద్ధీకరణ తర్వాత, నానోఫ్లోసెల్ 2018లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌కు సంబంధించిన తుది ఉత్పత్తి నమూనాను వెల్లడించింది. ఉప్పునీటితో ఇంధనంగా నడిచే ఫ్లో సెల్ బ్యాటరీతో నడిచే మొదటి స్ట్రీట్-లీగల్ ఎలక్ట్రిక్ వాహనంగా కంపెనీ దీనిని పేర్కొంది .

## చరిత్రలో తొలిసారిగా బీజింగ్‌ను వెనక్కి నెట్టిన ముంబై.. బిలియనీర్ల నిలయంగా ముంబై



దేశ ఆర్థిక రాజధాని ముంబై ఇప్పుడు బిలియనీర్ల నిలయంగా మారింది. బీజింగ్‌కు ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హెూదాను ముంబై లాగేసుకుంది. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం, ప్రస్తుతం 92 మంది బిలియనీర్లు ముంబైలో నివసిస్తున్నారు. చరిత్రలో తొలిసారిగా ముంబై బీజింగ్‌ను వెనక్కి నెట్టింది. మన ముంబైకి చెందిన ఈ బిలియనీర్లు తమ సంపదను నిరంతరం పెంచుకుంటున్నారు. మరోవైపు పొరుగున ఉన్న చైనా పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ ధనవంతుల సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది. ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు చేరారు. మరోవైపు, బీజింగ్‌లో ఈ సంఖ్య 6 మాత్రమే. భారతదేశంలో పెరుగుతున్న బిలియనీర్ల సంఖ్య దేశ పటిష్ట ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉంది. భారతదేశం పెరుగుతున్న ఆర్థిక బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. కొత్త బిలియనీర్ల సంఖ్య పరంగా భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ పేరు మొదటి స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి సంపన్నుల జాబితాలో ముఖేష్ అంబానీ పేరును చేర్చడం ద్వారా భారతదేశ ఆర్థిక ఆధిపత్యం కొనసాగుతోంది. భారతదేశంలో సంపద పెరిగింది.. చైనాలో తగ్గింది భారతదేశం, చైనాల మధ్య సంపద వృద్ధి ధోరణులు పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తున్నాయి. చైనాలోని 573 బిలియనీర్ల సంపదలో క్షీణత ఉంది. అదే సమయంలో, ఈ ధోరణి భారతదేశంలో 24 మంది బిలియనీర్లతో మాత్రమే కనిపించింది. ప్రపంచ ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ మొత్తం సంపద గత ఏడాదితో పోలిస్తే 51 శాతం పెరిగింది. ముంబై సంపద కూడా 47 శాతం పెరిగితే బీజింగ్‌లో 28 శాతం తగ్గింది. ఇది ఆసియాలోని నగరాల్లో ముంబై స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. భారతదేశంలోని బిలియనీర్ల సగటు సంపద కేవలం 3.8 బిలియన్ డాలర్లు. చైనాది కేవలం 3.2 బిలియన్ డాలర్లు. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోంది. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోందని హురున్ ఇండియా వ్యవస్థాపకుడు, ప్రధాన పరిశోధకుడు అనస్ రెహ్మాన్ జునైద్ అన్నారు. గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 దీనిని నిర్ధారిస్తోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయాణంలో భారతదేశంలోని బిలియనీర్లు కూడా తమ పూర్తి సహకారం అందిస్తున్నారు.

## దేశీ మార్కెట్‌లో త్వరలో వివో ఎక్స్ ఫోల్డ్ 3 లాంచ్




దేశీ మార్కెట్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వివో ఎక్స్ ఫోల్డ్ 3ని వివో త్వరలో లాంఛ్ చేయనుంది. అత్యంత థిన్ డిజైన్‌తో రానున్న ఈ ఫోల్డబుల్ ఫోన్ శక్తివంతమైన క్వాల్‌కాం స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌పై రన్ అవుతుంది. భారత్‌లో ఇప్పటికే వన్‌ప్లస్ ఓపెన్, గెలాక్సీ జడ్ ఫోల్డ్ 5 పేరుతో రెండు ప్రముఖ ఫోల్డబుల్ డివైజ్‌లు ఉండగా వివో ఎక్స్ ఫోల్డ్ 3 ఎంట్రీపై ఆసక్తి నెలకొంది. అయితే ఈ దిగ్గజ బ్రాండ్లకు వివో ఫోల్డబుల్ ఎలాంటి పోటీ ఇస్తుందనేది ఉత్కంఠ రేపుతుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఎక్స్ ఫోల్డ్ 2 12.9 ఎంఎం స్లీక్‌తో సన్నటి ఫోన్‌గా మార్కెట్‌లోకి రావడంతో దాని కొనసాగింపుగా వస్తున్న వివో ఎక్స్ ఫోల్డ్ 3 మరింత థిన్‌గా ఉండనుంది. ఇక వివో చైనా మార్కెట్‌లో వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఎక్స్ ఫోల్డ్ 3 ప్రోను లాంఛ్ చేయడంతో స్పెసిఫికేషన్స్‌పై క్లారిటీ నెలకొంది. వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఫోల్డ్ 3 ప్రొ ఒకే ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగిఉంటాయి. ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొ ఇంటిగ్రేటెడ్ అల్ట్రా-సోనిక్ ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఫీచర్‌ను కలిగిఉంది. ఇక డిజైన్ విషయానికి వస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 సిరీస్‌లో రెండు వేరియంట్లలో స్టాండర్డ్ వేరియంట్ ఫోల్డ్ చేసినప్పుడు కేవలం 4.65 ఎంఎంతో థిన్నెస్ట్ ఫోల్డబుల్ ఫోన్‌గా చెబుతున్నారు. ఇది ఐఫోన్ 15 ప్రొ మ్యాక్స్ కంటే బరువు తక్కువగా ఉంటుంది. కెమెరా ఫీచర్లను పరిశీలిస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 వెనుకభాగంలో మూడు కెమెరాలు ఉన్నాయి. 50ఎంపీ మెయిన్ కెమెరా, వైడ్‌యాంగిల్ షాట్స్ కోసం మరో 50ఎంపీ కెమెరా, పోర్ట్రయిట్ షాట్స్ కోసం 50ఎంపీ రెగ్యులర్ వెర్షన్ కమెరాలున్నాయి. ఎక్స్ ఫోల్డ్ 3 5500ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో 80డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్ చేయనుండగా, ఫోల్డ్ 3 ప్రొ 100డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌తో 5700ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం కలిగిఉంది.

## భారత్‌లో 22.5లక్షల వీడియోలు డిలీట్ చేసిన యూట్యూబ్..! కారణాలు ఏంటంటే..?

గూగుల్ యాజమాన్యంలో యూట్యూబ్ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించింది. కమ్యూనిటీ కమ్యూనిటీ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ తెలిపింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల వీడియోలను తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ వీడియోల్లో 96శాతం కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించినట్లు గుర్తించామని.. అయితే 53.46శాతం వీడియోలు ఒక వ్యూ రాక ముందే తొలగించినట్లు నివేదిక పేర్కొంది. కమ్యూనిటీ మార్గదర్శకాల్లో స్పమ్, సున్నితమైన కంటెంట్, హింసాత్మక కంటెంట్, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ మొదలైనవి ఉన్నాయి. ఇక అక్టోబర్-డిసెంబర్ 2023 మధ్య 2కోట్ల ఛానెల్స్‌ను సైతం డిలీట్ చేసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపుగా ఉందని నివేదిక పేర్కొంది. అయితే, ఛానెల్స్‌ను రద్దు చేసిన సమయంలో వీడియోలు సైతం తొలగించనున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో 9 కోట్లకుపైగా వీడియోలు తొలగించినట్లు యూట్యూబ్ పేర్కొంది. ఛానెల్స్ తొలగింపునకు ప్రధాన కారణాల్లో స్పామ్, తప్పుదారి పట్టించే కంటెంట్ 92.8శాతం ఉందని.. 4.5శాతం అశ్లీల కంటెంట్ ఉందని పేర్కొంది. అయితే, యూట్యూబ్ 90 రోజుల్లో మూడుసార్లు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే యూట్యూబ్ ఛానెల్‌ను రద్దు చేస్తుంది. భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించగా.. ఆ తర్వాత సింగపూర్ (,124,387), అమెరికాలో (7,88,354) వీడియోలను తొలగించింది.






## నాగచైతన్య, సాయిపల్లవి శివతండవం

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్. చందూ మొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా తండేల్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. శివశక్తి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 22న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. చైతూ, సాయిపల్లవి శివతాండవం చూపించబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## అచితూచి సంయుక్త మీనన్ సినిమాలు

ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.





## ఓజీలో డీజే టిల్లు భామ నేహాశెట్టి

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్ అండ్ ఫ్యాన్స్. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


## మెగా ప్రయోగం

చిరంజీవి సినిమా అంటే.. అందమైన ఇద్దరు హీరోయిన్లుండాలి. అదిరిపోయే బీట్ ఉన్న పాటలుండాలి. అదరహో అనిపించే స్టెప్పులుండాలి. మెగా టైమింగ్‌కి తగ్గట్టు డైలాగులుండాలి.. ఈవన్నీ ఉంటేనే అది చిరంజీవి సినిమా. కానీ మెగాస్టార్ ఇవేమీ లేకుండా ప్రయోగాత్మక సాహసానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఆ తర్వాత అనిల్ రావిపూడి సినిమా ఉంటుంది. ఆ తర్వాత 'దసరా'ఫేం శ్రీకాంత్ ఓదెల సినిమా చేస్తారు చిరంజీవి. ఈ సినిమా విషయంలోనే చిరంజీవి ప్రయోగం చేయనున్నారని తెలుస్తున్నది. ఈ సినిమా కమల్‌హాసన్ 'విక్రమ్' తరహాలో ఉంటుందట. ఇందులో ఫైట్లు తప్ప డాన్సులు, హీరోయిన్లతో ఆటపాటలు, కామెడీ ఇలాంటివేం ఉండవంట. చిరు క్యారెక్టర్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుందని, మెగా అభిమానులు పండుగ చేసుకునేలా క్యారెక్టరైజేషన్ ఉంటుందని సమాచారం.



## రాజాసాబ్ షూటింగ్ పూర్తి

గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న చిత్రం రాజాసాబ్. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. సినిమా షూటింగ్‌కు సంబంధించి అభిమానుల్లో నెలకొన్న డైలామాకు చెక్ పెట్టాడు మారుతి. ఈ డైరెక్టర్ బచ్చలమల్లి ప్రమోషనల్ ఈవెంట్‌లో రాజాసాబ్ షూటింగ్ పూర్తయిందని క్లారిటీ ఇచ్చేశాడు. అయితే రాజాసాబ్ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి మూవీ లవర్స్‌ను నిరాశ చెందేలా చేస్తుంది. రాజాసాబ్ విడుదల వాయిదా పడిందని వార్తలు వస్తుండగా.. మరోవైపు మీరు ఏ డేట్‌కు చూడాలనుకుంటే బాగుంటదో అదే తేదీన రాజాసాబ్ వస్తుందని మారుతి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి రాజాసాబ్ విడుదలపై మేకర్స్ నుంచి అధికారికంగా ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలి. అంతేకాదు రాజాసాబ్ టీజర్ రన్‌టైం 2 నిమిషాల 15 సెకన్లు అని ఇన్‌సైడ్ టాక్. రాజాసాబ్ మోషన్ పోస్టర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రంలో మలబారు సోయగం మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




## జాక్‌తో ముందుకు వస్తున్న జొన్నలగడ్డ

టాలీవుడ్ యాక్టర్ సిద్ధు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 37గా వస్తోంది. మేకర్స్ తాజాగా విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్‌ను 2025 ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నట్టు ప్రకటించగా.. రిలీజ్ వాయిదా పడుతుందంటూ వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాక్ సినిమాను ఇదే తేదీన విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. తాజా లుక్‌లో నిర్మానుష్య ప్రదేశంలో ఓ వైపు జీపు కనిపిస్తుండగా.. మరోవైపు గన్‌ను చూడొచ్చు. రాజాసాబ్ తేదీన వస్తుండటంతో సూపర్ బజ్ క్రియేట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సిద్దు జొన్నల గడ్డ దీంతోపాటు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమా చేస్తుండగా.. మరోవైపు టిల్లు 3 కూడా లైన్‌లో ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com